18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
మంగళవారం | 26 నవంబర్ 2024 | పేజీలు 15

## డ్రోన్ల ద్వారా పహారా..

### నగర శివారు ప్రాంతాలలో నేరాలకు చెక్ పెట్టిన జిల్లా ఎస్పీ పి.జగదీష్

**సాంకేతిక పరిజ్ఞానం వినియోగం... రంగంలోకి డ్రోన్లు... వీటి ద్వారా ప్రత్యేక నిఘా**

**అనంతపురం వన్ టౌన్, ఫోర్త్ టౌన్, రూరల్ పోలీసు స్టేషన్ల పరిధుల్లోని ప్రాంతాల్లో 3 డ్రోన్లు**



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు డ్రోన్స్ తో నేరాలకు చెక్ పెడుతున్న అనంతపురం నగర పోలీసులు గట్టి నిఘా పెట్టారు. అనంతపురం నగరంలోని వన్ టౌన్, ఫోర్త్ టౌన్, రూరల్ పోలీసు స్టేషన్ల పరిధిల్లోని శివారు ప్రాంతాల్లో ఆయా పోలీసులు డ్రోన్స్ ద్వారా నిఘా పెట్టి దాడులు చేశారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న పలువురుని అరెస్ట్ చేయడం.. వారిపై కేసులు నమోదు చేయడం జరిగింది. జిల్లాలో నేరాలను నియంత్రించుటకు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి, నేరాలు జరిగేందుకు అవకాశం ఉన్న శివారు ప్రాంతాలను, తోటలు, బహిరంగ ప్రదేశాలను, పార్కులను ముందుగా గుర్తించి, ఆయా ప్రాంతాలపై డ్రోన్స్ పంపి, నిఘా ఏర్పాటు చేస్తున్నామని ఎస్పీ తెలిపారు.

## ఆర్డీవోనే తప్పుదోవ పట్టిస్తున్నారు..!




- ఆర్ ఐ, వీఆర్వోల ఇష్టానుసారంగా వ్యవహారం
- అర్హులకు తీరని అన్యాయం
- సర్వత్ర విమర్శలు

"ఉమ్మడి అనంతపురం జిల్లాలోని రాప్తాడు నియోజకవర్గం సీకేపల్లి మండలంలో ఏకంగా ఆర్డీఓ ను తప్పుదోవ పట్టిస్తూ మండల పరిధిలోని ఆర్ఐ, వీఆర్వోలు ఇస్టాను సారంగా భూముల వ్యవహారాన్ని నడుపుతున్నారు. ఏకంగా ఆయననే తప్పుదోవ పట్టిస్తూ ఇటీవల సూర్య దినపత్రికలో ప్రచురితమైన కోర్టు తీర్పు బేఖాతరు వార్తకు సంబంధించి కనీసం ఆయనను సంప్రదించకుండా ఎలాంటి వివరాలను తెలియజేయకుండా... ఏకంగా లబ్ధిదారులకు తీరని అన్యాయం చేసి కోర్టు తీర్పును పట్టించుకోకుండా కబ్జా చేసిన వారికి అండగా నిలుస్తూ వన్ బి అడంగల్‌లో వారి పేరుతో నివేదికలను సిద్ధం చేశారు. మరో 45 రోజులలో వారికి సంబంధించి పాసు బుక్కులు కూడా అందుబాటులోకి వస్తాయని దీంతో కబ్జా చేసిన వారి చేతికే మొత్తం వ్యవహారాన్ని కట్టబెట్టి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని తీవ్ర స్థాయిలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి."




### కోర్టు తీర్పు బేఖాతరు నిజమే..

**సీకేపల్లి మేజర్ న్యూస్ :** ఈ భూమికి సంబంధించి 2008లో పాసు బుక్కులను సిద్ధం చేసుకుని అక్రమంగా భూమిని కాజేశారు. వీటిని పూర్తిగా రద్దు చేశారు. భూమికి సంబంధించి వారు అర్హులుగా ఉన్నట్లయితే వాటిని ఎందుకు రద్దు చేశారని లబ్ధిదారులు ప్రశ్నిస్తున్నారు. అదేవిధంగా 2018లో ఏకంగా 34 ఎకరాలకు సంబంధించి తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో వివరాలను నమోదు చేసుకున్నారు. 2021లో ఆన్లైన్ పూర్తి చేసుకొని వాటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లకుండా సబ్ డివిజన్ చేసి భూమిని వారికి కట్టబెట్టారు. రెవెన్యూ రికార్డుల ప్రకారం ఒక రైతుకు సంబంధించి ఒక ఖాతా మాత్రమే అందుబాటులో ఉండాల్సి ఉండగా వీరు ఒక రైతుకు సంబంధించి రెండు ఖాతాలను ఏర్పాటుచేసి మొత్తం వ్యవహారాన్ని తప్పుదోవ పట్టించారు. లేని

03



**విధుల్లో నైపుణ్యాన్ని మెరుగుపరుచుకుని**

## ప్రజలకు మంచి సేవలందించండి

**రాయలసీమ రీజియన్ ఇన్ఛార్జి హెూంగార్డ్స్ కమాండెంట్ యమ్.మహేష్ కుమార్**

**జిల్లా హెూంగార్డ్స్ పరేడ్ తనిఖీ... దర్బార్ నిర్వహించి**

**ఎస్పీ దృష్టికి తీసికెళ్లి పరిష్కారం చూపుతామని వెల్లడి**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** విధుల్లో నైపుణ్యాన్ని మెరుగుపరుచుకుని ప్రజలకు మంచి సేవలందించాలని రాయలసీమ రీజియన్ ఇన్ఛార్జి హెూంగార్డ్స్ కమాండెంట్ ఎం.మహేష్ కుమార్ పిలుపునిచ్చారు. స్థానిక పోలీస్ పరేడ్ మైదానంలో జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు జిల్లాలోని హెూంగార్డ్స్

మిగతా 2లో



ఆటో డ్రైవర్ల నిర్లక్ష్య వ్యవహారంపై

## జేసీ ఆగ్రహం

**ఆర్టీవో, బ్రేక్ ఇన్ స్పెక్టర్లు చర్యలు తీసుకోవాలి**

**మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి**

**తాడిపత్రి మేజర్ న్యూస్:** ప్రమాదాల నివారణ లక్ష్యంగా వాహనదారులు కొన్ని జాగ్రత్తలు పాటించాలని మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ అన్నారు. సందర్భంగా ఆయన తన నివాసంతో సోమవారం మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు వాహన సామర్థ్యానికి మించి మితిమీరిన ప్యాసింజర్స్ ఎక్కించుకొని ప్రమాదాల ముంపు తెచ్చే స్థాయికి సిద్ధమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆటో నడుపు సమయంలో డ్రైవింగ్

02

## నకిలీ కులంతో ఉద్యోగం..!

### భర్తను దత్తత తీసుకున్న భార్య!



నిబంధనలు పూర్తిగా గాలికి

**ఉన్నతాధికారులను సైతం తప్పుదోవ పట్టించారు**

1995లో ఎస్టి కులానికి చెందిన వ్యక్తిని అనధికారికంగా వివాహం జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి.

"జిల్లా కేంద్రంలోని ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న ఓ ఉద్యోగి నకిలీ కుల ధ్రువీకరణ పత్రంతో ఏకంగా ఉద్యోగాన్ని సాధించింది. చిన్నతనం నుంచి విద్యను పూర్తి చేసేంతవరకు బీసీ గా ఉన్న ఆమె ఏకంగా ఉద్యోగ సాధనలో మాత్రం ఎస్టిగా మారింది. ఇదేమి వింత అంటూ అనేక ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈమెకు సంబంధించి అన్ని ప్రశ్నార్థకాలుగా ఉన్న నేపథ్యంలో యథేచ్ఛగా విధులు నిర్వహిస్తోంది."

**అనంతపురం మేజర్ న్యూస్**

సాధారణంగా తండ్రి కులం పిల్లలకు మాత్రమే వర్తిస్తుంది. అలాంటిది భర్త కులం భార్యకు వర్తిస్తుందని భర్తను తాను దత్తత తీసుకున్నాను అంటూ తప్పుడు ధృవీకరణాన్ని సృష్టించి ఏకంగా ఉద్యోగాన్ని సాధించేసింది. ఇందుకు సంబంధించి ఉన్నతాధికారులను సైతం తప్పుదోవ పట్టించే విధంగా ఉన్నతాధికారులకు ఈ అంశానికి సంబంధించి నోటీసులను జారీ చేసి వారిని పూర్తిగా ఈ అంశం నుంచి తప్పుదోవ

03



## సమన్వయంతో ఎంఎస్ఎంఈ సర్వేను పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్**

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం సూక్ష్మ, చిన్న, మరియు మధ్యతర పరిశ్రమల ( ఎంఎస్ ఎంఈ) సర్వేను ఈనెల 29 నుండి పున: ప్రారంభించాలని ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో సంబంధిత శాఖ అధికారులు సమన్వయంతో సర్వేను పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ టిఎస్. చేతన్ ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఎంఎస్ఎంఈ అవగాహన సర్వే ప్రయోజనాలు, వ్యాపార , సేవ కార్యకలాపాల వివరాలతో కూడిన సమాచార ప్రచార కరపత్రాల సామాగ్రిని, వాల్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణ , గ్రామీణ ప్రాంతంలో స్థాపించిన అన్ని సాధారణ వ్యాపార సంస్థలు ఎంఎస్ఎంఈ యూనిట్లు

మిగతా 3లో

## గర్భస్థ లింగ నిర్ధారణ నిరోధక చట్టం పై అవగాహన కల్పించండి : డాక్టర్ పావని



ఉరవకొండ, మేజర్ న్యూస్ : గర్భవతులు తమ గర్భంలో ఉన్నది ఆడ, మగ అని తెలుసుకునేందుకు లింగ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవడం చట్టరీత్యా నేరమని, అలాంటివి చేసినా, చేయించు కున్నా చట్టరీత్యా నేరమని డాక్టర్ పావని తెలిపారు. మండల పరిధిలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ పావని సోమవారం ఆరోగ్య సిబ్బందికి నెలవారి సమీక్ష సమావేశం నిర్వహించారు. గర్భస్థ లింగ నిర్ధారణ నిరోధక చట్టం (1994) పట్ల గ్రామస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. బాల్య వివాహాలు నేరమని, నిర్దేశిత వయస్సు తరువాతే పెళ్లిళ్లు చేయాలని, లేదంటే బాల్య వివాహాలతో ఆడపిల్లలు చదువులకు దూరం కావడంతో పాటు తీవ్రమైన అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటారాన్న విషయాన్ని వివరించాలన్నారు. అదేవిధంగా ఎన్‌సిడి సర్వే వేగవంతం చేయాలని, ప్రతిరోజు ఐదు గృహాల సర్వే పూర్తి చేయాలని సూచించారు. విలేజ్ హెల్త్ న్యూట్రిషన్ కమిటీ సమావేశాలు క్రమం తప్పకుండా జరపాలని అవగాహన కల్పించారు. ఇమ్యునైజేషన్ (టీకాలు) పెండింగ్ పూర్తిచేయాలని చెప్పారు. రాష్ట్రీయ బాల సురక్ష కార్యక్రమంలో భాగంగా పాఠశాల, అంగన్వాడి పిల్లల స్క్రీనింగ్ పట్ల బాధ్యత వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ నాగ రంగయ్య, ఆరోగ్య విద్యా బోధకులు ఎస్. ఎండి షఫీ, సూపర్వైజర్లు శేఖర్, స్వర్ణలత, ఏఎన్ఎం లు పాల్గొన్నారు.

## శెట్టూరు పీహెచ్‌సిని తనిఖీ చేసిన జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డా ఈబీ దేవి



శెట్టూరు, మేజర్ న్యూస్ : జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఈబీ దేవి శెట్టూరు పీహెచ్‌సీని ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రాజేష్ కుమా ర్‌తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అన్ని రికార్డుల ను పరిశీలించారు. లేబర్ రూము, ల్యాబ్, వాక్సిన్ నిల్వ ఉంచు గది, మందులు భద్రపరుచు గది తనిఖీ చేశారు. పీహెచ్ సీ కాంపౌండ్ లోపల పిచ్చి మొక్కలు లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ప్రతి నెలా ఆసుపత్రిలో కాన్పులు ఎక్కువ కావాలని ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తరుణసాయి, సీహెచ్ వో శోభా లత, సూపర్ వైజర్ లీలావతి, హెల్త్ అసిస్టెంట్ జాన్సన్, ల్యాబ్ ఫార్మసీ ఆఫీసర్ యామిని జ్యోతి, టెక్నీషియన్ మంజు, పీహెచ్ సి సిబ్బంది పాల్గొన్నారు.

## అహుడా చైర్మన్ టీసీ వరుణ్ కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే శ్రావణి శ్రీ



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : అహుడా చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ ను సోమవారం ఆయన కార్యాలయం లో అనంతపురం జిల్లా టీడీపీ అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ తో కలిసి శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పుష్ప గుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో కూటమి పార్టీలనాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అహుడ చైర్మన్ టిసి వరుణ్ ప్రమాణ స్వీకారోత్సవాన్ని జయప్రదం చేసిన అందరికీ కృతజ్ఞతలు.. జనసేన నగర అధ్యక్షులు పొదిలి బాబురావు..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం హిందూపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ టీసీ వరుణ్ ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు జనసేన పార్టీ నగర అధ్యక్షులు పొదిలి బాబురావు అన్నారు. శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి వచ్చిన జనసేన పార్టీ జిల్లా నాయకులు, నియోజకవర్గాల ఇన్చార్జిలు, మండల అధ్యక్షులు, క్లస్టర్ ఇన్చార్జిలు, వీర మహిళలకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే మంత్రులు, ఎమ్మెల్యేలు, తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీ కి చెందిన నాయకులకు జనసేన పార్టీ తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పొదిలి బాబురావు పేర్కొన్నారు.

### పరిసరాల పరిశుభ్రతతో

# వ్యాధులు దూరం

### వజ్రకరూర్ మండల కేంద్రంలో ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం

ఉరవకొండ, మేజర్ న్యూస్ : గ్రామస్థాయి నుంచి ప్రతి ఒక్కరూ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులు రాకుండా నివారించవచ్చని మండల విస్తరణ అధికారి దామోదర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నల్లప్ప, గ్రామ సర్పంచు మోనాలిసా, వైద్యాధికారి డాక్టర్ సర్దార్ వలి, మండల విద్యాశాఖ అధికారి ఎర్రి స్వామి తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని వజ్రకరూర్ మండల కేంద్రంలో సోమవారం ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవాన్ని మండల విస్తరణ అధికారి దామోదర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ మోనాలిసా ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో నిర్వహించారు. ఈ సందర్భంగా మన మరుగుదొడ్లు – మన గౌరవం పేరుతో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి గ్రామంలోని గాంధీ విగ్రహం వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. అక్కడ అధికారులు పరిసరాల పరిశు భ్రత పై ప్రజలకు దిశా నిర్దేశం చేశారు. ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం పురస్కరించుకొని 2024 నవంబర్ 19 నుంచి 2024 డిసెంబర్ 24 వరకు పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. బహిరంగ మలవిసర్జన




మానుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లను వినియోగించాలని సూచించారు. వాటి శుభ్రత పట్ల అవసరమైన జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. మన మరుగుదొడ్లు మన గౌరవం పేరుతో వారం రోజులపాటు ప్రత్యేక కార్యాచరణలో భాగంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మరుగుదొడ్ల కార్యాచరణ, వాటి మరమ్మతులు గుర్తించి మరమ్మత్తులు చేసి వాటిని వినియోగంలోకి తెచ్చేందుకు చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. వ్యక్తిగత, సామూహిక మరుగుదొడ్లు పరిశు భ్రంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దడం లాంటివి చేపడుతున్నట్లు తెలిపారు. చివరిగా పారిశుద్ధ్య కార్మికులను గుర్తించి వారిని గౌరవంగా సన్మానించే కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి, సామాజిక కార్యకర్త బెంజిమెన్, ఏఎన్ఎం, సచివాలయ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## అధిక లోడు,హై స్పీడ్‌తో ఆటోలు వెళితే కఠిన చర్యలు : సిఐ కరుణాకర్



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని నార్పల క్రాస్ వద్ద స్థానిక సి.ఐ కరుణాకర్ మండల లోని ఆటో డ్రైవర్లతో సోమవారం సాయంత్రం సమావేశాన్ని నిర్వహించారు. ఈసమావేశంలో పాల్గొన్న దాదాపు 85 మంది ఆటో డ్రైవర్లను ఉద్దేశిస్తూ, అధిక లోడు,హై స్పీడ్ తో వెళితే ఆటో డ్రైవర్లకు కఠిన చర్యలు తప్పవని పేర్కొన్నారు. గత కొన్ని రోజుల కిందట గార్లదిన్నె వద్ద జరిగిన రోడ్డు ప్రమాదాన్ని తెలుపుతూ, ఆటో డ్రైవర్లకు లైసెన్స్ తో పాటు, వాహన ధృవపత్రాలు తప్పనిసరిఅని, మద్యం సేవించి, సెల్ ఫోన్ లో మాట్లాడుతూ ఆటో నడప రాదని, రోడ్డు భద్రత నియమాలు పాటించి ప్రమాదాలు నివారించాలని తెలిపారు. లైసెన్స్ లేనివారి వివరాలు సేకరించి వారందరికీ, లైసెన్స్ వచ్చే విధంగా ఆర్టీవో కార్యాలయానికి నివేదిక పంపారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఆదినారాయణ,జమిందార్ శివానంద,కానిస్టేబుల్ శ్రీనివాసులు,రవి,వీరనారప్ప,ఆటో యూనియన్ సభ్యులు మారుతి ప్రసాద్,నాగేంద్ర, రాఘవరెడ్డి,చల్లా కొండ, చెరుకూరి బ్రహ్మ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సిఐగా పదవి బాధ్యతలు చేపట్టిన జి రాజు



కూడేరు, మేజర్ న్యూస్ : ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండల సిఐగా నూతన పదవీ బాధ్యతలు సోమవారం కూడేరు పోలీస్ స్టేషన్ నందు పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన లేఖలతో మాట్లాడుతూ గతంలో కూడేరు మండలం నందు ఎస్సైగా విధులు నిర్వహించడం జరిగిందని, మరి తర్వాత సిఐగా కూడేరు మండలమునకు రావడం ఎంతో సంతోషకరమైన విషయమని అన్నారు. కూడేరు మండల వ్యాప్తంగా ప్రతి గ్రామం నుండి అన్ని విషయాల్లో క్షుణ్ణంగా తెలుసుకున్నానని, మండల వ్యాప్తంగా ఎక్కడ లా అండ్ ప్రాబ్లం లేకుండా చర్యలు తీసుకుంటానని, ప్రజలు కు అనునిత్యం అందుబాటులో ఉంటానని తెలిపారు. పదవి బాధ్యతలు చేపట్టిన సిఐ రాజుకు మండలవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నాయకులు పూల హారాలు శాలువాలతో ఆయనను అభినందించారు. అంతకమునపు పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆయనకు సాధారణ స్వాగతం పలికారు. ప్రజల సమస్యలపై జిల్లా ఉన్నతపై అధికారులు దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. గ్రామాలలో ప్రజలు శాంతియుతంగా ఉండాలని గ్రామాలలో అసాంఘిక కార్యక్రమాలు ఏవైనా జరుగుతుంటే తమ దృష్టికి తీసుకురావాలని, అలాంటి వారిని గోప్యంగా ఉంచుతామని విలేకరులకు తెలియజేశారు.

## కోన రామలింగేశ్వర స్వామి ఆలయం నందు అన్నదానం



యాడికి, మేజర్ న్యూస్ : మండల పరిధి శ్రీ కోన రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం నందు సోమవారం 1996– 97 యాడికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్తిక మాసం నాలుగవ వారమును పురస్కరించుకొని అర్చకులు భక్తుల ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## విధుల్లో నైపుణ్యాన్ని మెరుగుపరుచుకుని ప్రజలకు మంచి సేవలందించండి

▸▸ మొదటి పేజీ తరువాయి

పరేడ్ నిర్వహించారు. ఈకార్యక్రమంలో కమాండెంట్ ముఖ్య అతిథిగా పాల్గొ ని పరేడ్ తనిఖీ చేశారు. అనంతరం హెూంగార్డ్స్ ను ఉద్దేశించి మాట్లాడారు. ఉద్యోగంలో చేరే ముందు శిక్షణలో నేర్చుకున్న అంశాలను ఎప్పుడూ గుర్తు చేసుకుంటూ ఉండాలని, హెూంగార్డ్స్‌ల దైనందిన విధులు సవాళ్లతో కూడు కున్నవేనన్నారు. ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచిం చారు. ఆరోగ్యాంగా ఉన్నపుడే సమర్ధవంతంగా విధులు నిర్వర్తించడానికి వీలవుతుం దన్నారు. అదేవిధంగా ప్రయాణాలలో జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరికీ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ఇన్సూరెన్స్ లు రెన్యువల్ అవుతున్నాయా లేదా చూసుకొంటూ ఉండాలని, ఏదైనా సమస్య వస్తే సబ్ డివిజన్ ఇంచార్జీ ల ద్వారా పరిష్కారం పొందాలని, లేదా ఆర్ఐ కి సమస్యను తెలియజేసి పరిష్కరించుకోవాలన్నారు. విధులు మరింత సమర్థవంతంగా ఎలా నిర్వహిం చవచ్చో దిశానిర్దేశం చేశారు. అనంతరం దర్బార్ నిర్వహించి హెూంగార్డుల సమస్యలు, సాదక బాధకాలు తెలుసుకున్నారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ దృష్టికి తీసికెళ్లి సమస్యలకు పరిష్కారం చూపుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ మధు, తదితరులు మరియు హెూంగార్డు సిబ్బంది పాల్గొన్నారు.

## యాడికిలో చురుకుగా తెదేపా సభ్యత్వ నమోదు



యాడికి, మేజర్ న్యూస్ : మండల కేంద్రం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం సమీపమున తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం సోమవారం తెదేపా కన్వీనర్ రుద్రమ నాయుడు ఆధ్వర్యంలో కొనసాగింది. ఈ సందర్భంగా కన్వీనర్ మాట్లాడుతూ సభ్యత్వం తీసుకున్న వారికి ఐదు లక్షల ప్రమాద బీమా ఉంటుందని తెలిపారు. సభ్యత్వం కాల పరిమితి 2సంవత్సరాలు ఉంటుందని తెలిపారు. సభ్యత్వాన్ని ప్రతి నాయకుడు, కార్యకర్తలతో చేయించాలని కోరారు. పార్టీ కమిటీలో ఉన్న సభ్యులందరూ తమ వార్డులలోని సభ్యులతో సభ్యత్వాన్ని చేయించాల్సిందిగా పేర్కొన్నారు. తెదేపా నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరు సభ్యత్వం తీసుకోవాలని ఈ సందర్భంగా కన్వీనర్ రుద్రమ నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దడియాల ఆది, పట్టణ అధ్యక్షులు వెలిగండ్ల ఆదినారాయణ, మైనార్టీ అధ్యక్షుడు సుభాన్, మధురాజు, బొట్టు శేఖర్ చంద్ర, చందు, ఫిరోజ్, చంద్రశేఖర్ రెడ్డి, మునీంద్ర, ఉదయ్ తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ల నిర్లక్ష్య వ్యవహారంపై జేసీ ఆగ్రహం



▸▸ మొదటి పేజీ తరువాయి

చేయడానికి వీలు గాని విధంగా అటువైపు ఇటువైపు కూర్చోబెట్టు కొని ఆటో డ్రైవర్లు నిర్లక్ష్యంగా, బాధ్యతా రహితంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆటో జీవనోపాధి కరెక్టే అయినను డ్రైవింగ్ చేయు వ్యవహార శైలిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. కనుక త్రీ వీలర్ ఆటో వాహనాలకు డ్రైవర్ పక్కన ప్యాసింజర్ కూర్చునే సీటు తొలగించడం కోసం అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ప్రమాదాల నివారించే విధంగా బ్రేక్ ఇన్స్పెక్టర్లు, ఆర్టీవో అధికారులు ఆటోలపై ప్రత్యేక నిఘా పెట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. నేను తీసుకుంటున్న కఠిన నిర్ణయాలు బాధాకరం అనిపించిన అది ప్రజా శ్రేయస్సు కొరకే అన్నారు.

## జేఎన్టీయూఏలో ఐదు రోజుల సెమినార్ ప్రారంభం..

### ఆన్లైన్ ద్వారా పాల్గొన్న ఉపకులపతి ఆచార్య సుదర్శన్ రావు




**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం ఇంజనీరింగ్ కళాశాల ఎలక్ట్రికల్ విభాగం సెమినార్ హాల్లో ఈనెల 25 నుండి 29వ తేదీ వరకు నిర్వహించే ప్రొఫెషనల్ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో భాగంగా ఇవి డిజైన్ అండ్ అప్లికేషన్స్ టు ఏరియా స్పేస్ సిస్టం అనే సెమినార్ ను సోమవారం ప్రారంభించారు. కార్యక్రమానికి ఆచార్య పి.సుజాత కోఆర్డినేటర్ గా వ్యవహరించగా.. ముఖ్యఅతిథిగా ఉపకులపతి ఆచార్య హెచ్ సుదర్శన్ రావు ఆన్లైన్ ద్వారా హాజరయ్యారు. రాబోవు కాలంలో ఎలక్ట్రిక్ వాహనాల ప్రాధాన్యత మరింత పెరుగుతుందని, అధ్యాపకులు కొత్త కొత్త నైపుణ్యాలను అభివృద్ధి చేసుకొని విద్యార్థులకు వివరించాలని తెలిపారు. గెస్ట్ ఆఫ్ హానర్ గా భాస్కర్ బాబు హాజరై ప్రసంగించారు. కార్యక్రమంలో సీనియర్ ఆచార్యులు ఆచార్య కే. హేమ చంద్రారెడ్డి, ఆచార్య ఎం. విజయ కుమార్, ప్యాకల్టీ డెవలప్ మెంట్ డైరెక్టర్ ఆచార్య జి. ప్రశాంతి, ప్రోగ్రాం కన్వీనర్ డాక్టర్ ఎం. రామ శేఖర రెడ్డి, కోఆర్డినేటర్ ఆచార్య పి. సుజాత,ఆచార్య ఎన్. విశాలి, డాక్టర్ జితేంద్ర గౌడ్, డాక్టర్ ఎం. అంకారావు, డాక్టర్ జె. శ్రీనివాసులు, డాక్టర్ యస్. శ్రీధర్, ఆచార్య కే.ఎఫ్. భారతి, డాక్టర్ కళ్యాణ్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. చెన్నా రెడ్డి, మాజీ ఆచార్యులు వి. శంకర్, భోధన, భోధనేతర సిబ్బంది, విద్యార్థులు, వివిధ కళాశాలల నుంచి వచ్చిన ప్రతినిధులు పాల్గొన్నారు.

## నేడు ప్రకృతి పరీక్షన్ ప్రారంభం..

### ఆయుష్ ప్రభుత్వ ఆయుర్వేద ఇన్చార్జ్ సీనియర్ వైద్యాధికారి డాక్టర్ రామకుమార్

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** భారత ప్రభుత్వం ఆయుష్ డిపార్ట్మెంట్ వారు దేశమంతా దేశ పౌరులు తమ శరీర ప్రకృతిని తెలుసుకోవడానికి దేశ్ కా ప్రకృతి పరీక్షన్ అభియాన్ అనే కార్యక్రమాన్ని చేపట్టింది. అందులో భాగంగా నవంబర్ 26న మంగళవారం భారత ప్రధాని ప్రకృతి పరీక్షన్ అనే మొబైల్ యాప్ ను ప్రారంభిస్తున్నారని అనంతపురం ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ఇన్చార్జి సీనియర్ వైద్యాధికారి డాక్టర్ రామ కుమార్ తెలిపారు.

### ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో

# టిసి వరుణ్ పట్టాభిషేకం..

### అట్టహాసంగా పదవీ ప్రమాణం...

**నూతన అహుడా చైర్మన్ కు కూటమినేతల శుభాకాంక్షలు వెల్లువ...**

**భారీ సంఖ్యలో తరలివచ్చిన జనసేన నాయకులు, కార్యకర్తలు వీర మహిళలు..**

**డాక్టర్ అంబేద్కర్ ఫ్లైఓవర్ పై కిక్కిరిసిన ర్యాలీ..**

**దశాబ్ద కల నెరవేరింది అంటూ అభిమానుల సంబరాలు...**

**నా దేవుడు పవన్ కళ్యాణ్ నమ్మకాన్ని నిలుపుకుంటూ..**

**అహుడా సంస్థ అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తా..**
**నూతన చైర్మన్ టి సి వరుణ్ పునరుద్ఘాటన..**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో అనంతపురము – హిందూపురము అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ గా టీసి వరుణ్ పదవీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. సోమవారము ఉదయం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ అహుడ చైర్మన్ టీసీ వరుణ్ స్వగృహానికి వెళ్లి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపి, అల్పాహార విందులో పాల్గొన్నారు. అనంతరం భారీ ర్యాలీగా బయలుదేరగా డాక్టర్ అంబేద్కర్ ఫ్లైఓవర్ బ్రిడ్జి జనసేన జెండాలతో కిక్కిరిసింది. స్థానిక అహుడ కార్యాలయానికి చైర్మన్ చేరుకోగానే కార్యాలయ వర్గాలు భారీ స్వాగత ఏర్పాట్లు చేశారు. జనసేన నాయకులు పూలవర్షం కురిపించారు. కార్యాలయంలోని చైర్మన్ ఛాంబర్ లో టీసీ వరుణ్ అహుడా చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు దగ్గుబాటి వరప్రసాద్, కాలువ శ్రీనివాసులు, బండారి శ్రావణి శ్రీ, మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలక మధుసూదన్ రెడ్డి, ఉమ్మడి జిల్లా బిజెపి అధ్యక్షులు సంధిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ధర్మవరము నియోజకవర్గ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్, రాష్ట్ర కార్యక్రమాల ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్, జనసేన రాయలసీమ ప్రాంతీయ మహిళా కన్వీనర్ పెండ్యాల శ్రీలత, బిజెపి నాయకులు లిఖిత్ రెడ్డి, చలపతి తదితరులు పుష్పగుచ్చాలు అందజేసి, పూలమాలలు వేసి, శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు.

**ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నమ్మకాన్ని నిలుపుకుంటా.. అహుడ అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తా.. చైర్మన్ టి.సి.వరుణ్ పునరుద్ఘాటన..**

జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి, నా దేవుడు పవన్ కళ్యాణ్ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలుపుకుంటానని.. ఉమ్మడి అనంతపురం జిల్లా అభివృద్ధిలో క్రియాశీలక పాత్ర పోషించే అహుడ సంస్థ అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని టి.సి.వరుణ్ పునరుద్ఘాటించారు.

**దశాబ్ద కల నెరవేరింది అంటూ అభిమానుల సంబరాలు..**

జనసేన పార్టీ ఆవిర్భావం నుండి ఉమ్మడి అనంతపురం జిల్లా జనసేన పార్టీని ముందుండి ఏకతాటిపై నడిపించిన టీసీ వరుణ్ అహుడా చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానుల సంబరాలు మిన్నంటాయి. దశాబ్దపు కల నెరవేరింది అంటూ బాణాసంచా పేలుస్తూ... డప్పు వాయిద్యాల నడుమ సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా, నగర కమిటీ సభ్యులు, కూటమి నాయకులు, జనసైనికులు, వీరమహిళలు, పార్టీ శ్రేణులు, అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# కార్మిక రక్షకుడు



**అనంతపురం, మేజర్ న్యూస్ :** లక్షలాది మందిలో ఇద్దరికే ఆ ఆలోచన వస్తుంది. తాను బాగుంటే చాలు అనుకొని ఈ కాలంలో. ప్రజల కోసం ప్రాణాలను పణంగా పెడుతున్న కార్మికుల బాగు కోరుకునేవారు చాలా అరుదు. అలాంటి వారిలో అనంతపురానికి చెందిన డిస్కవర్, గ్రీన్ ఆర్మీ అనిల్ కుమార్ ఒకరు అని చెప్పవచ్చు. కార్మికుల రక్షణే ద్యేయంగా ఆయన చేపడుతున్న కార్యక్రమాలపై అనంతనగరంలో పెద్ద సంఖ్యలో ప్రజానీకం అభినందనలు వ్యక్తం చేస్తున్నారు.

**కార్మిక రక్షనే ధ్యేయంగా పనిముట్లు పంపిణీ**

మన అనంత డంప్ యాడ్ లోని స్వచ్ఛత యోధులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుని మీద ఉందనీ డిస్కవర్ అనంతపురం అనిల్ కుమార్ ఒకవైపు పిలుపునిస్తూనే నాలుగు లక్షల మంది జనాభా ప్రతిరోజు పడేసే సుమారు 120 టన్నుల చెత్తను ప్రతిరోజు మన అనంతపురం రాగ్ పికర్స్ ( స్వచ్ఛత యోధులు) తమ ప్రాణాలు తెగించి అందులో పని చేస్తూ ఉంటారు వీరు ఏ విధమైన రక్షణ సామగ్రి లేకుండా ఈ డంప్ యార్డ్ లో దిగడం ప్రాణాంతకం అయినా వారి బతు కు తెరువు కోసం తప్పదు అన్నట్లుగా కూటికోసం కష్టమైనా ఈ విధులనే ఎంచుకున్నారని గుర్తు చేశారు. వీరి వలన నగరపాలక సంస్థకు ప్రతి సంవత్సరం కోట్లు ఆదా అవుతుంది అందుకే వీరి బాగోగులు చూసుకోవడం ప్రతి నగర పౌరుని బాధ్యత అని గుర్తు చేస్తున్నారు. కార్మికుల రక్షణ కోసం మెరుగైన గమ్ బూట్లు, రెండు నెలలకు సరిపడా మాస్కులు, గ్లౌజులు, మహిళలకు శానిటరీ ప్యాడ్స్ తలకు సర్జికల్ క్యాప్స్ ఇవ్వడం జరిగింది. ఈ 40 మందికి వీటిని ఎందుకు ధరించాలి అనేదానిమీద అవగాహన కల్పించి అలాగే అది ప్రతిరోజు ధరిస్తే వారికి బహుమతులు కూడా ప్రకటించడం జరిగిందని అనంతపురం అనిల్ కుమార్ తెలిపారు.

ప్రతినెల తప్పకుండా వీటిని ధరించే ముగ్గురికి గ్యాస్ స్టవ్వులు మరియు వెయ్యి రూపాయల బహుమతి ఉంటుందని ప్రతి ఒక్కరికి గ్యాస్ స్టవ్ వచ్చేలా చూసుకునే బాధ్యత వారి మీదే ఉందని అనిల్ కుమార్ స్వచ్ఛత యోధులకు తెలిపారు.





- రెండు నెలలకు సరిపడు రక్షిత పనిముట్లు పంపిణీ
- ధరించిన ప్రతి కార్మికుడికి బంపర్ ఆఫర్

మున్సిపల్ కార్మికుల రక్షణ అందరి బాధ్యత అంటూ పిలుపు

- డిస్కవర్ అనంతపురం గ్రీన్ ఆర్మీ అనిల్‌కు అడుగడుగునా కార్మిక అభినందనలు

ఈ డంప్ యార్డ్ లో పనిచేసే మహిళలు పురుషులు ఎంతో ఆనంద ఉత్సాహాలతో ఈ కార్యక్రమంలో పాల్గొనడం.. ఇది చేస్తున్న డిస్కవర్ అనంతపురం గ్రీన్ ఆర్మీ కి కృతజ్ఞతలు తెలపడం కూడా జరిగింది. అంతే జోష్ తో కార్మికులు రక్షణ పరికరాలను తప్పకుండా ధరిస్తామని ధరించకుండా డంప్ యార్డులోకి వెళ్ళమని గ్రీన్ ఆర్మీ సభ్యుల సమక్షంలో ప్రమాణం చేశారు.









## రోడ్డు భద్రతా ఉల్లంఘనలపై 806 కేసులు నమోదు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు గడచిన 24 గంటలలో రోడ్డు భద్రతా ఉల్లంఘనలపై 806 కేసులు నమోదు... రూ. 1,81,955/- లు ఫైన్స్ విధించారు. ఓపెన్ డ్రింకింగ్ పై 80 కేసులు, డ్రంకన్ డ్రైవింగ్ పై 18 కేసులు నమోదు చేశారు. అర్ధరాత్రి వేళల్లో అనుమానా స్పందంగా సంచరిస్తున్న 129 మంది అపరిచితులను చెక్ చేసారు. గుంతకల్లు ఒన్ టౌన్ పోలీసులు పేకాటకు సంబంధించి ఏడుగుర్ని అరెస్టు చేసి రూ. 59,350/- నగదు స్వాధీనం చేసుకున్నారు.

## రాజ్యాంగ దినోత్సవాన్ని జయప్రదం చేయాలి...



పుట్టపర్తి మేజర్ న్యూస్: గ్రామపంచాయతీలు మరియు మండల ప్రజా పరిషత్తు ఆధ్వర్యంలో రాజ్యాంగం పై ప్రజలకు అవగాహన కల్పించాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లాలోని అన్ని ప్రాంతాలలో ప్రత్యేక గ్రామసభలు నిర్వహిం చాలని ఆదేశించారు. రాజ్యాంగా దినోత్సవం యొక్క ప్రాముఖ్యత దృష్ట్యా అన్ని గ్రామ పంచాయతీలు మరియు మండల ప్రజా పరిషత్ లు చురుకుగా పాల్గొని సంవిధాన్ దివస్ (రాజ్యాంగ దినోత్సవం) గురించి విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన జ్ఞాపకార్థం రాజ్యాంగ వ్యవస్థాపక పితామహుల కృషిని గౌరవించడం మరియు వారి సేవలను గుర్తించడంతో పాటు పౌరులలో రాజ్యాంగ విలువలను ప్రోత్సహించడం కోసమే ప్రతి సంవత్సరం నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్టు తెలిపారు. రాజ్యాంగంలో పొందు పరచబడిన విలువలను మరియు సూత్రాలను ప్రజలకు చేరువుగా తీసుకెళ్లడానికి ఉద్దేశించిన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని కలెక్టర్ తెలిపారు. గ్రామసభలు నిర్వహించే గ్రామాలలో రాజ్యాంగ పీఠికను ప్రజలకు చదివి వినిపించాలని, ఆదేశించిన సూత్రాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, అలాగే పాఠశాల విద్యార్థులకు క్విజ్ కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## అహుడా చైర్మన్ వరుణ్ బాధ్యతలు స్వీకరణ

### – శుభాకాంక్షలు తెలిపిన పరిటాలశ్రీరామ్



ధర్మవరం మేజర్ న్యూస్:అహుడా చైర్మన్ గా టీసీ వరుణ్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు అనంతపురంలోని ఆహుడా కార్యాలయంలో వేలాది మంది ఎన్డీఏ కూటమి నాయకులు, అభిమానుల మద్య ప్రమాణా స్వీకారం చేపట్టారు. ఈ అహుడా పరిదిలోకి అనంతపురం, హిం దూపురం, ధర్మవరం నియోజకవర్గాలు కలిసి ఉండటంతో దర్మవరం నియోజక వర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్ వరుణ్ ప్రమాణస్వీకారోత్సవానికి హాజరై శు భాకాంక్షలు తెలిపారు. వరుణ్ కూడా పరిటాల శ్రీరామ్ ఆప్యాయంగా పలుకరించి అలింగనం చేసుకున్నారు.ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ...అహుడా చైర్మన్ గా జనసేన పార్టీకి చెందిన వరుణ్కు కేటాయిం చడం హర్షదాయకమన్నారు. ఈయన హయాంలో అహుడా అభివృద్ధి పదంవైపు నడుస్తుందని ఆయన పేర్కొన్నారు.

## రూ.200లకే పోస్టల్ ఐపిపిబి అకౌంట్



గోరంట్ల, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏపీ పోస్టల్ సర్కిల్ ఆధ్వర్యంలో యన్ పీ సీఐ లింకేజ్, ఆధార్ సీడింగ్, ద్వారా అకౌంట్ ప్రారంభించడానికి పోస్టల్ శాఖ ఆధ్వర్యం లో పట్టణ, గ్రామ పోస్ట్ ఆఫీస్ లలో రూ.200లకే ఖాతాలు ప్రారంభించవ చ్చునని పోస్టల్ అసిస్టెంట్ సూపర్డెంట్ కళ్యాణ్ రామ్ తెలిపారు. గోరంట్ల తపాలా కార్యాలయం ముందు సోమవారం నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమంలో పోస్టల్ అసిస్టెంట్ సూపర్డెంట్ కళ్యాణ్ రామ్, గోరంట్ల పోస్టుమాస్టర్ క్రిష్టప్ప, అంజి పాల్గొని పలువురుకు ఐపీపిబి ఖాతాల గురించి అవగాహన కల్పించారు. గోరంట్ల తపాలా కార్యాలయ పరిధిలోని బ్రాంచ్ పోస్టుమాస్టర్లు పోస్టుమెన్లు, ఈ ఖాతాలను ప్రజల ద్వారా తెరిపించడానికి సన్నాహాలు చేపట్టారు. ఖాతాలు తెరవడానికి పెద్ద సంఖ్యలో మహిళలు, యువకులు హాజరయ్యారు. ఈ లింకేజీ ద్వారా ఉపాధి హామీ, గ్యాస్ రాయితీ, అమ్మ ఒడి, పీఎం కిసాన్, ఆడబిడ్డ నిధి, నిరుద్యోగ భృతి వంటి రాయితీ పథకాలు నేరుగా మీ ఖాతాల్లో జమ కానున్నాయని, కావున ప్రతి ఒక్కరూ ఈ ఖాతాను చేయించుకోవాలని సూచించారు. 18 సంవత్సరాల నిండిన యువతి యువకులు ఫోన్ నెంబర్ ఆధార్ కార్డు ఉంటే పోస్టర్ ఐపిపి అకౌంట్ 200 రూపాయలతో ప్రారంభించవచ్చునని, కావున మహిళలు వీటిని వినియోగించుకోవాలని, పోస్టర్ ఏఎస్పి కళ్యాణ్ రామ్ తెలిపారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి గోరంట్ల పోస్ట్ ఆఫీస్ నందు అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పులేరు పోస్ట్ మాస్టర్ రవి నాయక్ పోస్టుమెన్లు, శివ నాయక్, గణేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## కేతిరెడ్డి గుడ్ ఈవినింగ్ కార్యక్రమం చేయాల్సింది

### – కాలువలు కూడికతీత కార్యక్రమంలో మంత్రి సత్య కుమార్ యాదవ్



**ధర్మవరం మేజర్ న్యూస్:** మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి గుడ్మార్నింగ్ కు బదులు గుడ్ ఈవినింగ్ కార్యక్రమం చేసిఉంటే రోడ్లపై ఉన్న ప్రజలు వివిద సమస్యలపై ప్రశ్నించే వారని రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మం త్రిసత్యకుమార్ యాదవ్ హితవుపలికారు. సోమవారం పట్టణంలోని దిమ్మిల్సిం టర్లో మంత్రితోపాటు జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిలకం మధుసూదన్రెడ్డి ప్రదాన కాలువల పూడిక తీయుట కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ... కేతిరెడ్డి ఉదయం 5గంటలకే ప్రజలు నిద్రలో ఉన్నప్పుడు గుడ్మార్నింగ్ వెళ్లి ఖాళీస్థలాలను స్వాహా చేశారని ఆయన విమర్శిం చారు. ధర్మవరం పట్టణాన్ని ఒక స్వచ్ఛ, సుందర నగరంగా రూపుదిద్దే భాగంగా చేపట్టిన శానిటేషన్ పనులు, మంచినీరు సరఫరా ప్రాజెక్టు గురించి వివరిస్తూ రూ.62.68కోట్లు నిధులతో అమృత్ ఫేస్-1, ఫేస్-2 కింద పనులు చేపడుతున్నామన్నారు. పట్టణంలో శుభ్రత, సుందరీకణ, హిందూస్మశాన వాటికలో బరేల్ గ్రేండ్ నిర్మాణం వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు కూడా సమన్వయంగా కొనసాగుతు న్నాయన్నారు. మునిపల్లి సిబ్బంది. రాజకీయనాయకులు మాత్రమే. కాదు ప్రజలు, విద్యార్థులు పట్టణ సుందరీకరణకు బాగస్వామ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, మంత్రి కార్యాలయ ఇన్చార్జ్ హరీష్,ఎన్డీఏ నాయకులు, పాల్గొన్నారు.

## విద్యుత్ సబ్ స్టేషన్‌కు మంత్రి సవితమ్మ భూమిపూజ



**పరిగి మేజర్ న్యూస్ :**శ్రీ సత్య సాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పరిగి మండలం ఫైడేటి నందు 33/11కేవీ విద్యుత్ ఉపకేంద్రంకు భూమిపూజ చేసిన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రివర్యులు .ఈ సబ్ స్టేషన్ ద్వారా సుమారు 11 గ్రామాలలో గల 2,596 గృహ మరియు వాణిజ్య , 870 వ్యయసాయ విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన , అంతరాయాలు లేకుండా విద్యుత్ సరఫరా చేయడానికి వీలు అవుతుందని ఈ నూతన 33/11కేవీ విద్యుత్ ఉపకేంద్రం 5 ఎంవిఏ సామర్థ్యం తో సుమారు 3.5 కోట్ల రూపాయల ఖర్చుతో 100 రోజుల లోపల పని పూర్తి అవడానికి ప్రణాళిక సిద్ధం చేశాం అంతేకాకుండా, ఫైడేటి పరిసర ప్రాంతాలలో గల సుమారు 11 గ్రామాలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడం వీలు అవుతుందని తెలియచేసిన మంత్రి సవితమ్మ గారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొల్లకుంట అంజినప్ప మారుతీ ఎస్ ఎన్ గోవింద్ రెడ్డి మాజీ జెడ్పిటిసి సూర్యనారాయణ బాలాజీ హనుమయ్య చౌడప్ప ఊటుకూరు నాగరాజు శిగుపల్లి నాగప్ప ఆనందరావు ఎస్ఈ సురేంద్ర డీఎస్పీ వెంకటేశ్వర్లు , డిఈ భూపతి విద్యుత్ శాఖ మండల అధికారులు కూటమి నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన చేసుకోవాలి

### – వన్ టౌన్ సిఐ నాగేంద్రప్రసాద్




ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ తప్పక అవగా హన చేసుకోవాల ని వన్ టౌన్ సిఐ నాగేంద్ర ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మహిళలపై జరుగుతున్న నేరాలు, సైబర్ నేరాలపై విద్యార్థినీలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనం తరం వారు మాట్లాడుతూ ప్రస్తుతం మైనర్ గా ఉన్న విద్యార్థినిలు జాగ్రత్తగా ఉండాలని, కొత్త వ్యక్తులతో పరిచయం చేసుకొని జీవితాన్ని నాశనం చేసుకోవద్దని తెలిపారు. అదేవిధంగా నిత్యజీవి తంలో ఒక భాగమైన సెల్ఫోన్లను కేవలం చదువు కొరకు మాత్రమే సంబంధించిన వాటిని మాత్రమే చూసుకోవాలని, ఇతర ఇతర వేరేవి చూసుకున్నట్లయితే జీవితాలు నాశనం అవుతాయని తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థిని చదువుకు ప్రాధాన్యత ఇస్తూ, అమ్మా నాన్నల కష్టాన్ని గుర్తించాలని తెలిపారు. అప్పుడే కుటుంబానికి, కళాశాలకు మంచి గుర్తింపు లభిస్తుందని తెలిపారు. ఇక సైబర్ నేరాలు దేశవ్యాప్తంగా జరుగుతున్నాయని, వాటిపైన చక్కటి అవగాహన చేసుకున్నప్పుడే, మన దగ్గర ఉన్న డబ్బు పదిలంగా ఉంటుందని తెలిపారు. సైబర్ నేరాలపై మీ కుటుంబంతో పాటు ఇతరులు కూడా అవగాహన కల్పించాలని తెలిపారు. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని చక్కటి చదువును కొనసాగిస్తూ ఉజ్వల భవిష్యత్తుకు శ్రీకారం చుట్టాలని తెలిపారు. మీ భద్రత, మీ భవిష్యత్తు మీ చేతిలోనే ఉందని తెలిపారు. అధ్యాపకులకు తల్లిదం డ్రులకు మంచి పేరు తీసుకుని, మంచి గుర్తింపును పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ తో పాటు, అధ్యాపకులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## ప్రత్యేక అలంకరణలో లేపాక్షి శ్రీ దుర్గ పాపనాశశ్వర వీరభద్రస్వాముల వారు



లేపాక్షి, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ దుర్గా పాపనాశశ్వర వీరభద్ర స్వామి దేవాల యము నందు కార్తిక మాసం నాలుగవ సోమవారం సందర్భంగా ప్రత్యేక అలంకరణలో దుర్గాదేవి అమ్మవారిని వీరభద్ర స్వామిని అలంకరించారు. ఈ సందర్భంగా అనేకమంది భక్తులు దర్శించుకుని దుర్గాదేవి వీరభద్ర స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## అహుడ చైర్మన్ ప్రమాణస్వీకారం కార్యక్రమానికి హాజరైన జిల్లా కార్యదర్శి ఏవి రమణ

చిలమత్తూరు, మేఎజర్ న్యూస్ : జనసేన పార్టీ ఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్షుడు టిసి వరుణ్ అహుడ చైర్మన్గా ప్రమాణస్వీకారం కార్యక్రమానికి హాజరైన హిందూపురం జనసేన పార్టీ ఇన్చార్జ్ ఆకులు ఉమేష్, జిల్లా కార్యదర్శి ఏవి రమణ, హిందూపురం పట్టణ అధ్యక్షులు కొల్లకుంట శేఖర్ భాస్కర్, చలపతి, లేపాక్షి మండల నాయకులు లోకేష్ మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని శు భాకాంక్షలు తెలియజేశారు.



# వేల్పుకొండకు ఇచ్చిన బ్లాస్టింగ్ పర్మిషన్ వెంటనే రద్దు చేయాలి..

## – మంత్రికి వినతి



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని పాపిరెడ్డి పల్లి సమీపంలో 44 జాతీయ రహదారి పక్కన వేల్పు కొండ ద్వారా పంట పొలాలకు గృహాలకు అనేక రకాలుగా ఇబ్బందులు కలుగుతున్నాయని వెంటనే వేల్పకుండా బ్లాస్టింగ్ పర్మిషన్ ఆపాలని బీసీ సంక్షేమ శాఖ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మకు నాగిని నాయన చెరువు తాండ నాగి నాయనా చెరువు తెలుగు మేకలపల్లి తదితర గ్రామాల రైతులు ప్రజలు నష్టాలకు గల కారణాలతో వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. సోమవారం మండల కేంద్రంలోని సాయి నగర్ సిసి రోడ్ల అభివృద్ధి పనుల పై మంత్రి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా రెవెన్యూ పొలం సర్వే నంబర్ 743 వెలగమేకలపల్లి పొలం సర్వే నంబర్ 26 /28 నందు వేల్ప కొండలో క్వారీ లీజు పర్మిషన్ వెంటనే రద్దు చేపించాలని మంత్రి దగ్గర మొరపెట్టుకున్నారు. సోమందేపల్లి పొలం సర్వే నెంబర్ 742/ 743 నందు ప్రభుత్వం భూ పంపిణీలో భాగంగా అర్హులైన మాకు భూమి డి పట్టా మంజూరు చేస్తుందని ఆ పొలాలలో కొండల్లో బ్లాస్టింగ్ వల్ల తమ పంట పొలాలు పూర్తిగా నష్టపోతున్నా మని కొంతమంది నాయకులు బ్లాస్టింగ్ పనులను మొదలు పెట్టడానికి ప్రయత్నాలు చేస్తున్నారని వీటన్నిటి పైన చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా మంత్రి సవితమ్మను వేడుకొన్నారు. మీరు ఇచ్చిన అర్జీ బై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఇందుకు గల కారణాలు సమస్యలు నష్ట కష్టాలపై పూర్తి విచారణ జరిపించి బ్లాస్టింగ్ పనులు నిలిపివేయించడానికి చర్యలు చేపడతామని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భీమ్లా నాయక్, గంగాద్రి, ప్రవీణ్, శంకర్ నాయక్, నరసింహ, నరేష్, నారాయణ తదితరులు ఉన్నారు.

# నసనకోటలో జోరందుకున్న టిడిపి సభ్యత్వం నమోదు...

### సభ్యత్వ నమోదును బాధ్యతగా తీసుకుంటాం... తెలుగు యువత అధ్యక్షుడు ఎల్ శ్రీధర్ నాయుడు, ఏపీ ముత్యాలు



రామగిరి మేజర్ న్యూస్: రాప్తాడు ఎమ్మె ల్యే పరిటాల సునీతమ్మ ఆదేశాల మేరకు రాప్తాడు నియోజకవర్గం లో ప్రతి మండలంలోని టిడిపి నాయకులు సభ్యత్వాన్ని నమోదు చేయిస్తున్నారు. మండలంలోని నసనకోటలో సోమవారం టిడిపి సభ్యత్వ నమోదు జోరందుకుంది. ప్రతి ఒక్కరికీ సభ్యత్వం నమోదు ప్రక్రియ ప్రారంభించబడింది. తెలుగు యువత అధ్యక్షుడు శ్రీధర్ నాయుడు కాలనీలో ప్రతి ఒక్కరు సభ్యత్వం పొందడానికి ప్రాధాన్యత ఇవ్వవలసినదిగా వివరిస్తూ సభ్యత్వం ద్వారా వారికి సమాజంలో ఆర్థిక, సామాజిక హక్కుల పరిరక్షణతో పాటు ప్రమాద భీమా 5 లక్షల వరకు రావడమే కాకుండా పలు ప్రోత్సాహాలు లభించును. ఎలాంటి జాప్యం లేకుండా ఈరోజు ఉపయోగించు కోవాలని ప్రజలను ఉత్సాహపరుస్తూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జోరంధించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు లింగన్న, , దళిత సైన్యం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ముత్యాలు, శంకరప్ప ఫీల్డ్ అసిస్టెంట్, కెబి రామంజి, టి.శ్రీనివాసులు స్టోర్ డీలర్, ఉమాకాంత ,ముత్యాలంపల్లి పోతన్న, కురుబ ముత్యలప్ప, దూదేకులబాబు, కొట్టల గోపాల్, టైలర్ ముత్యాలు ఉన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్



పరిగి మేజర్ న్యూస్ : పరిగి మండలం బీర లింగేశ్వర స్వామి కళ్యాణమండపం నందు మంత్రి సవితమ్మ అధికారులతో కలిసి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు మంత్రి సవితమ్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాదర్బార్ కార్యక్రమం ప్రజా సమస్యల పరిష్కారానికేనని మంత్రి సవితమ్మ తెలియజేశారు పింఛను మంజూరు చేయాలని కొత్త ఇల్లు మంజూరు ఇళ్లు బిల్లులు అందించాలని తాగునీరు సాగునీరు, 1 బి, అడంగల్, ఈ పాసు పుస్తకం, తదితర సమస్యలకు సంబంధించిన వినతులు అధికంగా అందించినట్లు మంత్రి సవితమ్మ తెలిపారు ప్రజలు అందించిన సమస్యలను కొన్ని అక్కడికక్కడే అధికారుల సమక్షంలో పరిష్కరించి మిగిలిన వాటిని క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తామని మంత్రి సవితమ్మ తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఆనంద రావు గారు సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొల్లకుంట అంజనప్ప డీఎస్పీ వెంకటేశ్వర్లు ఏపీఎస్పీడీసీఎల్ ఎస్సీ సురేంద్ర మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# శింగనమలలో ఆటో డ్రైవర్లకు అవగాహన

### – ఆటోల ఓవర్ లోడింగ్ పై పోలీసుల స్పెషల్ డ్రైవ్



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండల కేంద్రంలోని సీఐ కార్యాలయ సమీపంలో సీఐ కౌలుట్లయ్య ఆధ్వర్యంలో శింగనమల మండల వ్యాప్తంగా ఉన్న ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు శింగనమల ఎస్సై శరత్ చంద్ర తెలియజేశారు.ఈ సందర్భంగా సీఐ కౌలుట్లయ్య మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు లైసెన్సు తప్పనిసరిగా వుంచుకోవాలని తెలియజేశారు.డ్రైవర్లందరు యూనిఫామ్ తప్పనిసరిగా వేసుకోవాలని సూచించారు.ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదని,ఓవర్ స్పీడ్ మద్యం తాగి ఆటోను నడపరాదని హెచ్చరించారు. ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ ప్రయాణికులను క్షేమంగా తమ గమ్యం స్థానాలను చేర్చాలని తెలియజేశారు. వీటిని ఎవరైనా అతిక్రమస్తే చట్టపరంగా గట్టి చర్యలు తీసుకొంటామని హెచ్చరించడమైనది.

**ఆటోల ఓవర్ లోడింగ్ పై పోలీసుల స్పెషల్ డ్రైవ్ ...:**

అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాలతో ఆటోల ఓవర్ లోడింగ్ పై శింగనమల స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. పరిమితికి మించి ప్రయాణీకులను తరలించడం వల్ల ప్రమాదాలు తరుచూ జరుగుతుండటంతో రోడ్డు ప్రమాదాల నియంత్రనే ధ్యేయంగా శింగనమల,నార్పల,గార్లదిన్నె పోలీసులు ఆటోల తనిఖీలు నిర్వహించారు. ప్రయాణీకులను తరలిస్తున్న ప్రతీ ఆటోను ఆపి డ్రైవింగ్ లైసెన్స్, తదితర డాక్యుమెంట్స్ తనిఖీ చేయడంతో ప్రయాణీకులను తరలించే సమయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో సూచించారు.డబ్బు అధికంగా వస్తుందనే అత్యాశకు పోయి ఓవర్లోడ్ తో వెళ్లడం వల్ల అటు ప్రయాణీకుల ప్రాణాలు, డ్రైవర్ ప్రాణాలు గాలిలో కలిసిపోతాయని గుర్తు చేశారు. సర్వీస్ రోడ్ నుండీ మెయిన్ రోడ్లపైకి వెళ్లేటప్పుడు మరియు జంక్షన్లలో వెళ్లేటప్పుడు అటు ఇటు చూసి వెళ్లాలని సూచించారు. డ్రంకన్ డ్రైవ్, సెల్ ఫోన్ డ్రైవింగ్ చేయరాదన్నారు. ఓవర్ లోడ్ తో వెళ్తున్న ఆటోల నుండీ ప్రయాణీకులను దింపి పంపారు. రోడ్ సేఫ్టీ నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

# ఆటోల ఓవర్ లోడింగ్‌పై పోలీసుల స్పెషల్ డ్రైవ్



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో ఆటోల ఓవర్ లోడింగ్ పై పోలీసులు ఈరోజు స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. పరిమితికి మించి ప్రయాణీకుల ను తరలించడం వల్ల ప్రమా దాలు తరుచూ జరుగుతుం డటంతో రోడ్డు ప్రమాదాల నియంత్రణే ధ్యేయంగా ఈరోజు జిల్లా వ్యాప్తంగా పోలీసులు ఆటోల తనిఖీలు నిర్వహించారు. ప్రయాణీకులను తరలిస్తున్న ప్రతీ ఆటోను ఆపి డ్రైవింగ్ లైసెన్స్, తదితర డాక్యుమెంట్స్ తనిఖీ చేయడంతో ప్రయాణీకులను తరలించే సమయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో సూచించారు.డబ్బు అధికంగా వస్తుందనే అత్యాశకు పోయి ఓవర్లోడ్ తో వెళ్లడం వల్ల అటు ప్రయాణీకుల ప్రాణాలు... డ్రైవర్ ప్రాణాలు గాలిలో కలిసిపోతాయని గుర్తు చేశారు. సర్వీస్ రోడ్ నుండీ మెయిన్ రోడ్లపైకి వెళ్లేటప్పుడు మరియు జంక్షన్లలో వెళ్లేటప్పుడు అటు ఇటు చూసి వెళ్లాలని సూచించారు. డ్రంకన్ డ్రైవ్, సెల్ ఫోన్ డ్రైవింగ్ చేయరాదన్నారు. ఓవర్ లోడ్ తో వెళ్తున్న ఆటోల నుండీ ప్రయాణీకులను దింపి పంపారు. రోడ్ సేఫ్టీ నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

# బేల్దారి సంఘంలో ఇరువర్గాల దాడులు

### – ఇద్దరికి తీవ్రగాయాలు



ధర్మవరం మేజర్ న్యూస్: బేల్దారిసంఘానికి సంబంధించిన పుస్తకాలు ఇవ్వలేదని ఆ సంఘం మాజీఅధ్యక్షుడు ముక్తం ఈశ్వరయ్యపై ప్రస్తుత అధ్యక్షుడు కత్తేనాగరాజు వర్గం దాడిచేసి తీవ్రంగా గాయపరిచారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. పట్టణానికి చెందిన ముక్తం ఈశ్వరయ్య గతంలో బేల్దారిసంఘం అధ్యక్షుడిగా పనిచేశారు. ప్రస్తుతం ఆ సంఘం నూతన అధ్యక్షుడిగా కత్తేనాగరాజు మధ్య ఆసంఘానికి సంబంధించిన పుస్తకాలు విషయంలో రెండు నెలలుగా గొడవలు ఉన్నాయి. ఇందులో భాగంగా ఈశ్వరయ్య గుడికివెళ్లి వస్తున్న సమయంలో కత్తేనాగరాజు, కత్తేప్రశాంత్, రఘు, లక్ష్మణ మరికొందరు ఇరువర్గాలు పరస్పర దాడులు చేసుకున్నారు. ఈ దాడుల్లోఈశ్వరయ్య, నాగరాజులు తీవ్రంగా గాయపడ్డారు. ఈశ్వరయ్యకు తీవ్ర గాయాలు కాగా అతన్ని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ ఘర్షణలో ఇరువర్గాలు పోలీసులకు పరస్పర పిర్యాదులు చేసుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు.

# పీఎంకేవీవై ఆధ్వర్యంలో ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులు

### –పాలిటెక్నికల్ ప్రిన్సిపాల్ సురేష్ బాబు




ధర్మవరం మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ అధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో స్కిల్ హబ్ ఏర్పాటుచేయడం జరిగిందని ప్రిన్సిపల్ జేవీసురేశ్ బాబు, నైపుణ్యాభి వృద్ధి జిల్లా అదికారి హరికృష్ణులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో డిసెంబరు 2వ తేదీ నుంచి ఆఫీసు ఆపరేషన్స్ ఎగ్జిక్యూటివ్ కోర్సును ప్రారంబించడం జరుగుతుంద న్నారు. ఇందుకు 10, ఇంటర్, డిగ్రీ,పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసి ఆసక్తి కలిగిన యువతీయువకులు నమోదు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9182288465 లేదా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సంప్రదిం చాలన్నారు.

# మంత్రి సవితమ్మకు నోట్‌బుక్స్ అందించిన సిసి హరి

సోమందేపల్లి మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని సాయినగర్ లో నూతన రోడ్ల నిర్మాణా పనులను పరిశీలించడానికి బీసీ సంక్షేమ శాఖ చేనేత జోలి శాఖ మంత్రి హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగ మండల తొగటవీర క్షత్రీయ సంఘం అద్యక్షులు సిసి హరి నోట్ పుస్తకాలు మంత్రికి అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగ పేద విద్యార్థులకు ఈ నోట్ బుస్తకాలు ఉపయోగపడాలనే ఉద్దేశంతోనే పుస్తకాలు అందించామన్నారు. మంత్రి సిసి హరితో మాట్లాడుతూ పేద విద్యార్థులకు పుస్తకాలు అందించాలి అనే ఆలోచన మంచిదని, బోకేలు, పూలు తీసుకునే బదులు ప్రతి ఒక్కరు ఇకమీదుట నోట్ బుస్తకాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎగువింటి రామాంజి, రంగన గోపాల్, గట్టు మహేంద్రాలు తదితరులు పాల్గొన్నారు.



# నేడు ఉచిత మెగా వైద్య శిబిరం




పామిడి, మేజర్ న్యూస్ : పట్టణంలోనివాసవీ కన్యకా పరమేశ్వరి కల్యాణమండపంలో మంగళవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బెంగుళూరు శంకర కంటి ఆసుపత్రి సహ కారంతో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆయూష్ జిల్లా సీనియర్ వైద్యాధికారి డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కే. రఘువీర్ సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ శిబిరంలో రోగులకు ఉచితంగా నిర్వహించబడునన్నారు. కంటి పరీక్షలు అలాగే అవసరమైన మందులు ఉచితంగా అందజేస్తారన్నారు. శస్త్ర చికిత్సను ఉచితంగా చేస్తారని తెలిపారు. ఈ సదవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయనకోరారు

# మహిళలపై హింసను అంతం చేయండి



**అగళి మేజర్ న్యూస్:** మహిళలు బాలికలపై జరుగుతున్న హింస నివారణకు అందరం కలిసి పనిచేసి అంతం చేయాలని ఆర్డిటి సంస్థ ట్రాన్స్ పోర్ట్ డైరెక్టర్ కృష్ణారెడ్డి పేర్కొన్నారు. అంతర్జాతీయ స్త్రీ హింస నిర్మూలన దినోత్సవం సందర్భంగా సోమవారం అగళి లోని హైస్కూలు ఆవరణంలో ఆర్డిటి ఆడిటోరియం నందు 50 మంది దంపతులతో ఆర్డిటి సంస్థ వారు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కృష్ణారెడ్డి మాట్లాడుతూ మహిళలపై జరిగే శారీరక మానసిక హింసను అంతం చేయడానికి మనమందరం కలిసి పోరాడదాం అన్నారు. హెచ్ఎం వరదరాజులు మాట్లాడుతూ కుటుంబంలో భార్యాభర్తల ప్రవర్తన పిల్లల మీద ఉంటుందని తల్లిదండ్రులు ఆదర్శంగా ఉంటే మీ పిల్లలు మంచి విలువలతో సమాజాన్ని నిర్మిస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ ఓ ఆర్ డి పద్మ,హెడ్మాస్టర్ వరదరాజులు, ఆర్డిటి సంస్థ సిబ్బంది నాగమ్మ, హనుమంతరాయుడు, ఓబులేషు,మాలింగప్ప, తిప్పేస్వామిలు పాల్గొన్నారు.

# గుడిబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల పరిశ్రమ సందర్శన



గుడిబండ మండలం న్యూస్: గుడిబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు చదువుతున్నటువంటి 9 , 10వ తరగతి విద్యార్థులు రిటైల్ వృత్తి విద్య లో భాగంగా మడకశిర పట్టణంలో గల అమ్మ హైపర్ మార్ట్ ను సందర్శించి అక్కడి ప్రోడక్ట్ బిల్లింగ్ ప్రోడక్ట్ ట్యాగ్ బార్కోడ్ క్యూఆర్ కోడ్ స్కానర్ ఇలాంటి వాటికి సంబంధించిన విషయాలను తెలుసుకొని వీటితోపాటు ఇన్వెంటరీ మేనేజ్మెంట్ చేయు విధానం ప్రోడక్ట్ అరేంజ్మెంట్స్ విషయాలు మరియు భౌతిక సూత్రాల గురించి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ గోవిందప్ప పిడి ఉపాధ్యాయులు సాయి కృష్ణ పి టి ఉపాధ్యాయులు అజారుద్దీన్ ఒకేషనల్ విద్య టీచర్లు సుష్మ,సరస్వతి మరియు హైపర్,మార్ట్ చైర్మన్ బైసాని కళావతమ్మ, బైసాని కీర్తి కృష్ణ, పాల్గొన్నారు

# పోస్టల్ అకౌంట్ సేవలను సద్వినియోగం చేసుకోండి..

## - డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్ గోవర్ధన్ నాయక్



తనకల్లు, మేజర్ న్యూస్ : పోస్టల్ అకౌంట్ సేవలను ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని కదిరి డివిజనల్ పోస్టల్ ఇన్స్పెక్టర్ గోవర్ధన్ నాయక్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని స్థానిక పంచాయతీ కార్యాలయంలో సోమవారం పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి రెడ్డికి పోస్టల్ సేవల గురించి వివరించి పంచాయతీ లో గల పోస్టల్ అకౌంట్ దారులు ఈ నూతన సదవకాశాన్ని ఉపయోగించుకునే విధంగా అవగాహన కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా డివిజనల్ పోస్టల్ ఇన్స్పెక్టర్ గోవర్ధన్ నాయక్ మాట్లాడుతూ మీ స్థానిక పోస్ట్ ఆఫీస్ లో కేవలం 200 రూపాయలు అకౌంట్ చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పీఎం కిసాన్, రైతు భరోసా, తల్లికి వందనం గ్యాస్ సబ్సిడీ, ఉపాధి హామీ, విద్యా దీవెన స్కాలర్షిప్, పథకాలకు ఎన్పీసీఐ సౌకర్యం కల్పించడం తో పాటు ఫోన్ పే, గూగుల్ పే సౌకర్యం కల్పించబడుతుందన్నారు. ఇప్పటికే అకౌంట్ ఉన్న యెడల 200 రూపాయలు కట్టి కేవైసీ చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పోస్ట్ మాస్టర్ జ్యోతిష్ కుమార్, పోస్టల్ సిబ్బంది నరసింహ మూర్తి, శ్రీ రాములు, బావన్న, షేక్ సుహైల్, రామాంజనేయులు, ప్రదీప్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ సారూ.. మా గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించండి

## - కంకర వేశారు.... రోడ్డు మరిచారు
## - శాపంగా మారిన నల్లగుట్లపల్లి రహదారి



అమడగూరు, మేజర్ న్యూస్: మండలంలోని చీకరే వులపల్లి పంచాయతీ పరిధిలోని నల్లగుట్ల పల్లి గ్రామానికి గత ఏడాది ఉపాధి హామీ పథకం ద్వారా దాదాపు 46 లక్షలతో నల్ల గుట్లపల్లి గ్రామానికి సిమెంట్ రోడ్డు మంజూరు కావడం జరిగింది. అయితే కాంట్రాక్టర్ నిర్లక్ష్యం తో ఆ గ్రామానికి రోడ్డు సౌకర్యం లేక శాపంగా మారింది.నల్లగుట్లపల్లి గ్రామం నుంచి మండల కేంద్రానికి రావాలంటే గ్రామస్తులు అష్ట కష్టాలు పడుతున్నారు. గ్రామంలో ఎవరైనా అనారోగ్యానికి గురైతే 108, ప్రైవేటు వాహనాలు సైతం ఆ గ్రామానికి వెళ్లాలంటే ఆ రహదారి గుండా కంకర ఉండడంతో గ్రామానికి వాహనాలు వెళ్ళలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతం లో ఉన్న మట్టి రోడ్డు కాంట్రాక్టర్ పూర్తిగా పాడు చేసి కంకర వేశారు. అయితే కంకర వేసర తప్ప రోడ్డు పనులు చేపట్టకపోవడంతో ఉన్న రోడ్డు పోయి... మా గ్రామానికి కంకర రోడ్డు దర్శనం ఇవ్వడంతో మా గ్రామానికి అత్యవసర పరిస్థితుల్లో 108, ప్రైవేటు వాహనాలు, స్కూల్ బస్సులు, రావాలంటే వాహనదారులు జంతువుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా గ్రామంలో గర్భిణీలు, చిన్నారులు, వృద్ధులు అనారోగ్యం పాలైన మండల కేంద్రానికి, సుదూర ప్రాంతాలకు వెళ్లాలంటే ఈ కంకర రోడ్డు మీద నరకయాతన అనుభవిస్తున్నామని గ్రామస్తులు తమ బాధను వ్యక్తం చేశారు. ఈ విషయం పై అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా వారు పట్టించుకోని పాపాన పోలేదన్నారు. అయితే మా గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని అడగడానికి సంబంధిత అధికారులు బదిలీపై వెళ్లారు. ఇంక మా గోడు ఎవరికి చెప్పుకోవాలో దిక్కు తోచక పరిస్థితుల్లో ఉన్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ సార్ .. మా గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించి ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# రోడ్డు ప్రమాద కుటుంబాలకు అండగా నిలిచిన ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు..

## - ఎస్సీ, ఎస్టీ ప్రజా సమాఖ్య కమిటీ సభ్యులు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన, గాయపడిన పేద కుటుంబాలకు వైద్య సేవలు, ప్రభుత్వం నుంచి ఆదుకోవడంలోనూ తక్షణం స్పందించి అండగా నిలిచిన శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణికు ఎస్సీ ఎస్టీ ప్రజా సమాఖ్య ఆధ్వర్యంలో వ్యవస్థాపక అధ్యక్షుడు మద్దుల చెరువు మల్లి ఆధ్వర్యంలో సోమవారం నగరంలోని ఆమె నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం మృతుల కుటుంబాలను అన్ని విధాల ప్రభుత్వం ఆదుకోవాలని ఎమ్మెల్యేకి వారు వినతి పత్రం అందజేశారు. మల్లి మాట్లాడుతూ గార్లదిన్నె మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదం లో ఎల్లుట్ల గ్రామం లోని దళిత కుటుంబాలకు చెందిన ఎనిమిది మంది మృతి చెందడం ఆరుగురు గాయపడడం జరిగిందన్నారు.ఈ ఘటనపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, స్థానిక ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తక్షణమే స్పందించి మృతిచెందిన కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 5 లక్షలు ఎక్స్ గ్రేషియా అందించి కుటుంబాలకు అండగా నిలిచారని కొనియాడారు. అయితే ప్రభుత్వం నుండి ఒక్కో మృతురాలి కుటుంబానికి రూ .20 లక్షల చొప్పున ఇప్పించేలా చరవ చూపాలని ఎమ్మెల్యేని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు చెన్నంపల్లి సూర్యప్రకాష్, జిల్లా కార్యదర్శి వీరనారప్ప, ఎమ్మార్పీఎస్ నాయకుడు చిన్నాంజనేయులు, నాగరాజు, తరిమెల కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

# స్కాలర్షిప్ మంజూరు కాలేదని విద్యార్థులను వేధించే కళాశాలలపై కఠిన చర్యలు

### జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిడి ఎస్ సూర్య ప్రతాప్ రెడ్డి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ప్రభుత్వం విద్యార్థులకు స్కాలర్షిప్ సొమ్ము మంజూరు చేయలేదని కళాశాలల యాజమాన్యాలు హాల్ టికెట్లు ఇవ్వకుండా, పరీక్షలకు హాజరు కానివ్వకుండా వేధించే కళాశాలపై కఠిన చర్యలు తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కలెక్టర్కు ప్రతిపాదనలు పంపుతామని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిడి ఎస్ ప్రతాప్ సూర్యనారాయణ రెడ్డి తెలియజేశారు. ప్రభుత్వ నూతన మార్గదర్శకాలపై సోమవారం జిల్లా సాంఘిక, గిరిజన, బీసీ సంక్షేమ శాఖల అధికారులతో కలిసి జిల్లాలోని కళాశాలల ప్రిన్సిపల్స్ తో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్స్ పథకము కింద ప్రభుత్వము నూతనముగా విడుదల చేసిన జీవో ఎంఎస్ నెంబర్ 87 లో నిర్దేశించిన ఆదేశాలను జిల్లాలోని అన్ని కళాశాలల ప్రిన్సిపాల్స్ కు వారు తెలియజేశారు. దీంతోపాటు పలు విద్యార్థి సంఘాల నుండి, ఇతర మాధ్యమాల ద్వారా పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ మంజూరు కాలేదన్న కారణంతో అర్హత కలిగిన విద్యార్థులకు కూడా హాల్ టికెట్లు మంజూరు చేయకపోవడం, పరీక్షలకు హాజరు కానివ్వకుండా విద్యార్థుల ధ్రువీకరణ పత్రాలను కళాశాలల యాజమాన్యాలు తమ ఆధీనంలోనే ఉంచుకుంటే అలాంటి కళాశాలలపై ప్రభుత్వ ఆదేశాలు నిర్ణయం ప్రకారం తగిన చర్యలకు సిఫారసులు చేయడం జరుగుతుందని తెలియజేశారు.

# తపాలా ఖాతాలను సద్వినియోగం చేసుకోండి



బుక్కపట్నం మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లా బుక్కపట్నం మండలం గూనిపల్లి గ్రామంలో తపాలయ కార్యాలయంలో ఇండియన్ పోస్ట్ బ్యాంకు ఖాతాలను ప్రభుత్వా నుంచి వచ్చే సంక్షేమ పథకాల కొరకు పోస్ట్ ఆఫీస్ లో ఖాతాలను తెరిచేందుకు సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు పోస్ట్మాస్టర్ వీరాస్వామి తెలియజేయడం జరిగింది. తల్లికి వందనం, గ్యాస్ సబ్సిడీ, రైతు భరోసా, మొదలైన సంక్షేమ పథకాలు పోస్ట్ ఆఫీస్ నందు లేవా దీవులను జరుపుకొనుటకు గ్రామస్తులు, వృద్ధులు, వికలాంగులు పట్టణాలకు వెళ్లకుండా గ్రామస్థాయిలోనే ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు

## ట్రాన్స్ఫార్మర్ కోసం దరఖాస్తు చేసుకొని ఏడాదయ్యింది

# తక్షణమే మంజూరు చేయంచండి..

## జిల్లా కలెక్టర్ కు గిరిజనుడు వేడుకోలు..

అనంతపురం మేజర్ న్యూస్: ట్రాన్స్ఫార్మర్ కోసం దరఖాస్తు చేసుకొని ఏడాదయ్యిందని తక్షణం తనకు ట్రాన్స్ఫార్మర్ మంజూరు చేయించాలని సోమవారం జిల్లా కలెక్టర్ కు భాదితుడు ఎరుకుల గోవిందప్ప విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు అయన స్పందన కార్యక్రమంలో అర్జీ ద్వారా కలెక్టర్ కు మొరపెట్టుకున్నాడు. తనకున్న భూమిలో పంటవేసుకోవాలంటే ట్రాన్స్ఫార్మ్ చాలా అవసరం అని కంబదూర్ మండలం మూలకనూరు గ్రామం ఎస్టీ కాలనీకి చెందిన గోవిందప్ప ట్రాన్స్ఫార్మర్ కోసం రూ. 18 వందలు డిడి తీసి ఏడాది పూర్తి అవుతున్న సదరు ఎలక్ట్రికల్ డీఈ సాకులు చెబుతూ కాలయాపన చేస్తూ వస్తున్నారన్నారు. ఎన్నిసార్లు విన్నవించిన ఫలితం లేదన్నారు. తక్షణం తనకు ట్రాన్స్ఫార్మర్ మంజూరు చేయించి నిరుపేద రైతును ఆదుకోవాలని కలెక్టర్ ను కోరారు.

# గ్రామాభివృద్ధే ప్రభుత్వ అజెండా – మంత్రి సవితమ్మ

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** గత ఐదేళ్ళలో వైసిపి చేయని అభివృద్ధిని,కేవలం మేము ఐదు నెలల్లోనే సీసీ రోడ్లు డ్రైనేజీలు వేసి సాక్షాలుగా అభివృద్ధిని చూపిస్తున్నామన్నారు మంత్రి సవితమ్మ. సోమవారం మండల కేంద్రంలోని సాయినగర్ లో ఎన్ ఆర్ జీ యస్ నిధుల క్రింద నిర్మిస్తున్న,నూతన రోడ్లు, డ్రయినేజిలను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి కు సాయినగర్ వాసులు అడుగడుగున మంగళ హారతులు ఇచ్చి, శాలువాలతో సన్మానించి, పూల మాలలు వేశారు. ఇందులో భాగంగా నూతన రోడ్లు పరిశీలించి, డ్రయినేజీలు, రోడ్లు నాణ్యగ నిర్మించాలని గుత్తేదారుకి చెప్పారు. గత వైసిపి ప్రభుత్వంలో జగన్ రెడ్డి ప్రజలను మోసం చేయడం, రాష్ట్రాన్ని సర్వనాశనం చేయడం, మా నాయకుడు చంద్రబాబుపై నిందలు వేయడమే చేసాడు తప్ప, రాష్ట్ర అభివృద్ధి పై దృష్టి పెట్టలేదని, ఆంధ్రప్రదేశ్ ను అప్పులాంధ్రప్రదేశ్ చేసాడని ఆగ్రహం వ్యక్త పరిచారు. ఇది వైసిపి నాడు–నేడు కాదని, కూటమి ప్రభుత్వ నేడు–నాడు అన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట నెలబెట్టుకోవడంలో మా నాయకుడు, సియం చంద్రబాబు మాట తప్పరని, నేడు జరుగుతున్న అభివృద్ధి పనులు చూసీ రాష్ట్ర ప్రజలు హర్షం వ్యక్థం చేస్తున్నారని, ఇదంత మా సియం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్



చలువేనని, సీఎం చంద్రబాబు తల పెట్టిన విజన్ 2047పనులు త్వరలో మొదలౌతాయని, రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేష్ ను, స్వర్ణాంధ్రప్రదేష్ గా యావత్ ప్రపంచం చూస్తుందన్నారు. ఈ సందర్భంగ తేదేపాకు అత్యధిక మెజారిటీ అందించిన సోమందేపల్లికి అదే రీతిలో నిధులు మంజురు చేయిస్తానని, పెనుకోండ నియోజకవర్గం అభివృద్ధి బాటలో నిలుపుతానన్నారు. తేదేపా సభ్యత్వాలు అత్యధికంగ చేసి, ప్రజల్లో చైతన్యం తెచ్చినందుకు బూత్ కన్వీనర్లు, నాయకులు, మెంబర్లకు శాలువాల తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ సిద్ధలింగప్ప, పట్టణ అధ్యక్షుడు వడ్డి సూరి,మాజి జెడ్పిటిసి వెంకటరాముడు,వాల్మికి కార్పోరేషన్ డైరెక్టర్ డివి ఆంజనేయులు, హిందు పురం పార్లమెంటు తేదేపా కార్యదర్శి నీరుగంటి రైతు సంఘం నాయకులు హరికృష్ణ యాదవ్ మాగయ్య చెరువు సర్పంచ్ నరసింహులు చంద్రా, సూర్యనారాయణ, మాజి ఎంపిటిసి కిష్ట, రంగప్ప, సోమందేపల్లి మండల తొగటవీర క్షత్రీయ సంఘం అధ్యక్షులు సిసి హరి, రంగన గోపాల్, నాగరాజు యాదవ్, అమరప్ప యాదవ్, అనసూయమ్మ, రత్నమ్మ, కోతుల మూర్తి, నిమ్మకాయల ప్రసాద్, సోమశేఖర్ డిఆర్, మాజి ఎంటిసి ప్రభాకర్, చలపతి, పిఎన్ రామాంజి, జనసేన కన్వీనర్ జబీవుల్లా, జనసైనికుడు రంగేపల్లి, నాగరాజు, చెన్నాపురం అంజి, మద్దిలేటి, మోహన తదిరులు పెద్ద ఎత్తున పాల్గోన్నారు.

జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

# రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటిన కదిరి విద్యార్థినులు

## – జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన రిదా ముస్కాన్, రోషిని

కదిరి, మేజర్ న్యూస్ : ఈ నెల24 వ తేదీన విజయవాడ లోని చెన్నుపాటి రామ కోటయ్య ఇండోర్ స్టేడియం విజయవాడ లో జరిగిన 7వ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర స్థాయి స్కయ్ ఛాంపియన్షిప్, సెలక్షన్ పోటీలు జరిగాయి. ఈ పోటీలు స్కయ్ ఫెడరేషన్ విజయవాడ కార్యదర్శి, స్కయ్ ఫెడరేషన్ అఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించారు. ఈ ఛాంపియన్షిప్ పోటీల్లో ప్రభుత్వ పాఠశాల నుండి రోషిని బంగారు పతకాన్ని, శ్రీ శాంతినికేతన్ పాఠశాల నుండి రిదా ముస్కాన్ బంగారు పతకాన్ని, జైన్ పాఠశాల నుండి జోయా ఫాతిమా రజిత పతకాన్ని, సాధన పాఠశాల నుండి రిషిత రజిత పతకాన్ని సాధించారు. బంగారు పతకాన్ని సాధించిన రిదా ముస్కాన్,రోషిని విద్యార్థినీలు డిసెంబర్ 7 వ తేదీ నుండి 9 వరకు హర్యానా రాష్ట్ర పంచకుల ప్రాంతంలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం జరుగుతుంది. ఈ కార్య క్రమంలో స్కయ్




ఫెడరేషన్ అఫ్ ఆంధ్ర ప్రదేశ్ చైర్మన్ ఇస్మాయిల్, కార్యదర్శి ఇబ్రహీం,కార్యక్రమానికి వచ్చిన అతిధులకు మాస్టర్ షాకీర్ కి మెమొంటో అందజేసి దుశ్శాలలతో సత్కరించారు. గెలుపొందిన విద్యార్థినిలకు వారి వారి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో కింద మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.

కొత్తచెరువు, కళ్యాణదుర్గం,
కంబదూరు, బ్రహ్మసముద్రం, గుంతకల్లు
రూరల్, విడపనకల్లు, వజ్రకరూరు,
అమరాపురం, గుడిబండ,
రాయదుర్గం రూరల్, బొమ్మనహాల్,
గుమ్మగట్ట, నార్పల, పెనుకొండ ఇన్ చార్జ్,
పెనుకొండ టౌన్, పెనుకొండ రూరల్,
చెన్నెకొత్తపల్లి,

## లింగ వివక్షతకు వ్యతిరేకంగా

# జాతీయ ప్రచార కార్యక్రమాలు




పుట్టపర్తి మేజర్ న్యూస్: నేటి నుంచి డిసెంబర్ 23 వరకు 30 రోజులు పాటు దేశవ్యాప్తంగా కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో లింగ వివక్షతకు వ్యతిరేకంగా జాతీయ ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ టిఎస్. చేతన్ తెలిపారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో " జెండర్ ఆధారిత హింసపై పోరాటం" పై రూపొందించిన ప్రచార వాల్ పోస్టర్ల ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో లింగ అసమానత్వ సమస్యలు ఎదుర్కోవడం కొరకు నిర్మాణాత్మకమైన విధానాలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా జిల్లావ్యాప్తంగా జెండర్ ఆధారిత హింసపై పోరాటం చేయడానికి సమాజంలోని ప్రతి ఒక్కరికి బాధ్యత పెరగాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ జాతీయ ప్రచార కార్యక్రమంలో స్వయం సహాయక సంఘాలు,ఇతర ప్రభుత్వ విభాగాలు, స్వచ్ఛంద సేవా సంస్థలు, సామాజిక కార్యకర్తలు భాగస్వాములై కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయసారథి, పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ, డిఆర్డిఏ పిడి నరసయ్య, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నాగరాజు, డిపిఓ సమత, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 38 పిటీషన్లు – జిల్లా ఎస్పీ

పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ : శ్రీ సత్యసాయి జిల్లా నలమూలల నుండీ విచ్చేసిన ప్రజలతో ఎస్పీ ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలపై అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. భార్యాభర్తల గొడవలు, కుటుంబ సమస్యలు, ఆన్లైన్ మూసా లు ఉద్యోగాల పేరుతో మోసాలు, , తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు అదనపు ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు, లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి, డిసిఆర్బి సిఐ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.




# కారులో చెలరేగిన మంటలు తప్పిన పెను ప్రమాదం

## – అప్రమత్తమైన ఫైర్ సిబ్బంది

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని రాంనగర్ బ్రిడ్జి మీద కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో స్థానికులు సమాచారాన్ని అగ్నిమాపక శాఖ అధికారులకు అందజేశారు. అప్రమత్తమైన అగ్నిమాపక శాఖ అధికారులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని మంటలను పూర్తిగా అదుపు చేశారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. రాయదుర్గం కు చెందిన వారు కారులో గ్యాస్ లీక్ అయి ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలియజేశారు. గ్యాస్ లీక్ కావడంతో ఒక్కసారిగా పేలుడు సంభవించి ఉంటే ప్రాణనాష్టం జరిగి ఉండేదని స్థానికులు తెలియజేశారు. దీంతో పెను ప్రమాదం తప్పిందని అంతా ఊపిరి పీల్చుకున్నారు.



# నేరం చేసిన వారు ఎప్పటికీ తప్పించుకోలేరు : జిల్లా ఎస్పీ





## 26 సంవత్సరాలు క్రితం జరిగిన మిస్టరీ కేసును ఛేదించిన మడకశిర పోలీసులు

**భార్యపై అనుమానంతో తనకు పుట్టిన వాడు కాదని పిల్లవాడిని గొంతు నలిమి చంపిన కసాయి తండ్రి**

**పెళ్లి కార్డుతో ముద్దాయి ఆచూకీ లభ్యం**

**ఈ మిస్టరీ హత్య కేసు చేదింపులో ప్రతిభ చూపిన మడకశిర పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ వి రత్న ఐపిఎస్**

**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** మిస్టరీగా మారిన పాత కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టి తప్పించుకు తిరుగుతున్న ముద్దాయిలను అరెస్టు చేయాలని జిల్లా ఎస్పీ వి.రత్న ఐపీఎస్ ఆదేశించారు. దీంతో అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు రివ్యూ చేయడం జరిగింది. పెనుగొండ సబ్ డివిజన్లో మిస్టరీగా మారిన కేసులపై డిఎస్పి వెంకటేశ్వర్లు దృష్టి సారించి దర్యాప్తు చేపట్టి కేసుల చేదింపలో పురోగతి సాధిస్తున్నారు. 26 సంవత్సరాల క్రితం గుడిబండ మండలం, దిన్నేహట్టి గ్రామస్తుడు గొల్ల చిత్తప్ప కొడుకు గొల్ల తిప్పేస్వామికి ఇప్పటికి 30సం.ల క్రితం అదే గ్రామస్తురాలు తన మేనత్త పట్టేమ్మ కూతురు కరియమ్మతో వివాహం అయివుండి, వారికీ ఇద్దరు కొడుకులు సంతానం కలిగి, తిప్పేస్వామి తన భార్య కరియమ్మ, ఏప్రిల్ నెల, 1998సం.లో తన రెండవ కొడుకు శివ లింగయ్యకు ప్రసవించింది అని, తిప్పేస్వామికి తన భార్య కరియమ్మ ప్రవర్తనపై అనుమానంతో, తన చిన్న కొడుకు శివ లింగయ్య తనకు పుట్టలేదని తన చిన్నకొడుకు శివ లింగయ్య, వయస్సు 6నెలలు అను చిన్న పిల్లవాడిని ఎలాగైనా చంపాలని అనుకుని ఉండి, సమయం కోసం ఎదురుచూస్తూ 02.10.1998వ తేది ఉదయం 6.00 గంటలపుడు దసర పండుగ సందర్భంగా తన గ్రామం దిన్నేహట్టిలో మారెమ్మ జమ్మికట్ట వద్ద వారి కులాచారం మేరకు ప్రదక్షిణలు చేయుటకు తన భార్యతో చెప్పి ఆమెను నమ్మించి తన భార్యను, చిన్న కొడుకు శివలింగయ్యను దిన్నేహట్టి దగ్గర పొలాలలో ఉన్న మారెమ్మ జమ్మికట్ట వద్దకు పిలుచుకునిపోయి అక్కడ తన భార్య కరియమ్మ తన కొడుకు శివలింగయ్యను ఎత్తుకుని జమ్మికట్ట చుట్టూ పదక్షిణలు చేస్తూ ఉండగా అప్పుడు తన భార్య ఎత్తుకున్న తన చిన్న కొడుకు శివలింగయ్య ను బలవంతంగా లాక్కుని పరిగెత్తి తన తండ్రి చిత్తప్ప మామిడి తోట వద్దకు పోయి అక్కడ తిప్పేస్వామి తన కొడుకు శివలింగయ్యను గొంతు పిసికి చంపి అక్కడే గుంత తవ్వి పూడ్చి వేసి సాక్ష్యం లేకుండా చేసి పారిపొయినాడు. పై విషయం గురించి కరియమ్మ 18.10.1998 తేది తనభర్త తిప్పేస్వామిపై గుడిబండ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా గుడిబండ పోలీసు వారు హత్య కేసు నమోదు చేసి, అప్పటి నుండి ముద్దాయి పరారీలో ఉన్నాడు. గొల్ల తిప్పేస్వామి ఏ క్రిష్ణగౌడ, దిన్నెహట్టి గ్రామం మందలపల్లి గుడిబండ మండలం, ప్రస్తుత పేరు కృష్ణ గౌడ, ప్రస్తుత నివాసం న్యామనహల్లి గ్రామం, మావినకెరె పంచాయతి, హలేకోటే హొబులి, హొలెనరసిపుర తాలుకా, హసన్ జిల్లా, కర్ణాటక రాష్ట్రం,

ముద్దాయి అరెస్ట్ గురించి: గొల్ల తిప్పేస్వామి ఏ కృష్ణ గౌడ్ సోమవారం ఉదయాన్నే దిన్నేహట్టి గ్రామనికి వచ్చి తన తమ్ముడు చిత్తప్ప, తన చెల్లెలు కేంచమ్మలతో కలిసి భూమి బాగపరిష్కారాల గురించి అడిగి తరువాత మందలపల్లికి పోయి తనకు తెలిసిన పెద్ద మనుషులతో భూమి బాగ పరిష్కరాల గురించి అడుగుదామని మందలపల్లి బస్సు స్టాండ్ వద్ద ఉండగా ఉదయం 10.00 గంటలకు మడకశిర సిఐ రాజ్ కుమార్, గుడిబండ ఎస్సై వారి సిబ్బందితో పాటు మందలపల్లికి పోయి గొల్ల తిప్పేస్వామిని అరెస్టు చేసి, తన భార్య కరియమ్మ, తమ్ముడు చిత్తప్ప, చెల్లెలు కేంచమ్మలచే సదరు గొల్ల తిప్పేస్వామిని గుర్తింపు చేయించినారు. అరెస్టు చేసిన ముద్దాయి తిప్పేస్వామిని రిమాండ్ నిమిత్తంకోర్టులో ప్రవేశపెట్టడం అయినది. చాలాకాలం నుండి ముద్దాయి హాజరుకోసం మడకశిర కోర్టులో పెండింగులో ఉన్న కేసులో సుమారు 26 సం.ల నుండి తప్పించుకుని తిరుగుతున్న ముద్దాయి తిప్పేస్వామిని చాకచక్యంగా పట్టుకుని అరెస్ట్ చేసిన మడకశిర సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎ రాజ్ కుమార్, గుడిబండ ఎస్సై ముని ప్రతాప్ మరియు వారి సిబ్బందిని, జిల్లా ఎస్పీ విరత్న ఐపీఎస్ పెనుగొండ డి.ఎస్.పి వెంకటేశ్వర్లు అభినందించి వారికి తగిన రివార్డులు అందజేశారు.



## శ్రీ బుగ్గ సంగమేశ్వరి స్వామి నిత్యాన్నదానంకు రూ. లక్ష విరాళం అందించిన రిటైర్డ్ టీచర్

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** శ్రీ బుగ్గ సంగమేశ్వర స్వామి వారి ఆలయంలో జరుగు నిత్య అన్నదానం సేవకు అనంతపురము వాస్తవ్యులు మాల్కరి ఆనందరావు రిటైర్డ్ టీచర్ వారు మరియు వారి కుటుంబ సభ్యులు రూ.1,00,000లు స్వామి వారికి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారికి స్వామి వారి శేష వస్త్రం ఇచ్చి స్వామి వారి ఆశీర్వాదం ఇవ్వడం జరిగినది. అలాగే కార్తీక మాసం నాల్గవ సోమవారం సందర్భముగా స్వామి వారి ఆలయంలో జరుగు నిత్య అన్నదానం సేవకు గాను అన్నదానం సేవ చేసిన దాతలు జితేంద్ర గౌడ్ మాజి శాసన సభ్యులు మరియు రామ గౌని వారి కుటుంబ సభ్యులు స్వామి వారి దర్శనం వచ్చు భక్తులకు అన్నదానం చేయడం జరిగింది.

## దంచర్ల గ్రామంలో మొక్కజొన్న పంటను పరిశీలించిన కెవికె ప్రధాన శాస్త్రవేత్త చెంద్రాయుడు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు మండలం దంచర్ల గ్రామం నందు మొక్కజొన్న పంటను పరిశీలించడం కోసం కెవికె (కృషి విజ్ఞాన కేంద్రం) ప్రధాన శాస్త్రవేత్త చెంద్రాయుడు క్షేత్ర స్థాయిలో పర్యటించడం జరిగింది. మొక్కజొన్న పంటను పరిశీలించి కత్తెర పురుగు, శనగ పచ్చ పురుగు మరియు సుడులు చుట్టుకొని కోరాడగా మారిపోవడం గమనించారు. ఇందులో భాగంగా కత్తెర పురుగు మరియు శనగ పచ్చ పురుగు నివారణ చర్యగా ఏమమెక్టిన్ బెంజోయేట్ 80గ్రా/ ఎకరాకు మరియు నోవాల్యూరన్ 200ఎంఎల్ / ఎకరాకు కలిపి పిచికారి చేయడం వలన నివారించవచ్చు అని తెలియజేశారు. కానీ సుడులు చుట్టుకొని కోరాడగా మారడం అనేది పురుగు, తెగులు కాదు, అది మోతాదుకు మించి సుడులలో పిచకారి చెయ్యడం వలన అది సుడులు సుడులు గా చుట్టుకోవడం జరిగిందని రైతులకు తెలియజేయడం జరిగినది. అలాగే మొక్కజొన్నలో వచ్చే ఆశించే పురుగు, తెగుళ్ళ మరియు గడ్డి మందులు వాడకంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ(అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చరల్) ఉరవకొండ, పద్మజ, అగ్రికల్చర్ ఆఫీసర్ కె స్వాతి, విఎఎ అఖిల్ బ్రహ్మ, రైతులు జి మల్లికార్జున రెడ్డి, వేంకటేశ్వర రెడ్డి, నాగభూషణ రెడ్డి, సూర్యనారాయణ, శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా ఆవుల జాతర...

### కోలాహలంగా పశువుల ఊరేగింపు

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** కుందుర్తి మండలంలో సోమవారం ఆవుల జాతర కార్యక్రమాన్ని కన్నుల పండుగ నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా జరిగే ఆవుల జాతర కార్యక్రమం మండల కేంద్రమైన కుందుర్పితో పాటు మహంతపురం కరిగానిపల్లి గ్రామాలలో ఆయా గ్రామాల సర్పంచులు మారుతీశ్వరి రామమూర్తి, జగన్, హసీనాబి ఆథావుల్లా ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వందలాది మంది రైతులు వారి పశువులను అందంగా అలంకరించి రంగు రంగులపూలతో మిరుమిట్లు గొలుపేకాంతుల మధ్య గ్రామ ప్రధాన వీధుల గుండా గ్రామ చివరి వరకు తీసుకుని వెళ్లి గ్రామ పొలిమేరలో ఏర్పాటు చేసిన అగ్నిగుండం చుట్టూ పశువులను తిప్పుతూ అంగరంగ వైభవంగా అవుల జాతర నిర్వహించారు. సంవత్సరం కాలం పాటు ప్రజలకు అవసరమయ్యే తిండి గింజలు పండించే రైతన్నకు వెన్నుదండగా నిలిచే పశువులకు పండుగగా భావించే ఆవులజాతర గ్రామీణ ప్రాంతాల్లో కన్నుల పండువగా నిర్వహిస్తారు. ఎలాంటి వివాదాలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఐదు పశువులు అపహరణ

**హిందూపురం మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలోని లేపాక్షి పోలీస్ స్టేషన్ పరిధిలో గల కొండూరు పంచాయతీ వడ్డిపల్లి గ్రామంలో ఐదు పశువులను అపహరించిన సంఘటన చోటుచేసుకుంది వివరాల్లోకి వెళ్తే ఆదివారం అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు వచ్చి గంగాధరప్ప , శివప్ప లకు చెందిన ఐదు పశువులను అపహరించుకుపోయారు వాటి విలువ దాదాపు 220000 వరకు ఉంటుందని తెలుస్తోంది ఈ విషయమై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## వైభవంగా లక్ష దీపోత్సవం



**పరిగి మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా పరిగి మండలం బీరలింగేశ్వర స్వామి కల్యాణమండపం నందు సుబ్బరాయనిపల్లి వద్ద గల శ్రీ బైల లింగేశ్వర స్వామి ఆలయంలో కార్తీకమాసం చివరి సోమవారం సందర్భంగా ఆలయ నిర్వాహకులు లక్ష దీపోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు భక్తులు పెద్ద ఎత్తున హాజరై లింగాకారం, ఓం, స్వస్తిక్, రూపాలలో పూలతో అలంకరించి దీపారాధన చేసి పూజలు చేశారు గర్భ గుడి లో స్వామి ఆలయంలో పూర్తిగా ప్రత్యేకంగా పూలతో అలంకరించారు ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదానం నిర్వహించారు.

## తహసిల్దార్ ఆఫీస్ వద్ద తులసిధామ వృద్ధాశ్రమ వృద్ధుల ధర్నా..

**మడకశిర మేజర్ న్యూస్:** మండల పరిధిలోని శ్రీ పెనుగొండ రోడ్డు నందు గల తులసీదామా వృద్ధాశ్రమానికి గత మూడు నెలల నుండి దారి లేక రాకపోకలకు చాలా ఇబ్బందికరంగా మారిందని ఈరోజు మడకశిర తహసిల్దార్ ఆఫీసు వద్ద ఆశ్రమంలోని వృద్ధులంతా కలిసి ధర్నా చేయడం జరిగింది వృద్ధులతోపాటు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దండు వీరయ్య ధర్నాలో పాల్గొని సంఘీభావం తెలిపారు.ఈ విషయంపై తహసిల్దారు స్పందించి ఈ విషయాన్ని పూర్తిగా పరిశీలించి సమస్యను పరిష్కరిస్తామని వృద్ధులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ హనుమంతు, ఉగ్రప్ప, ఇతర కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.ఈ విషయంలో మాకు సహాయ సహకారాలు అందించిన పెద్దలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన తులసి ధామ వృద్ధాశ్రమ వ్యవస్థాపకులు,ఆర్ తిమ్మప్ప.



## బసవనపల్లి శివాలయంలో వైభవంగా లక్షదీపోత్సవం

### ప్రత్యేక అలంకరణలో భక్తాదులకు దర్శనమిచ్చిన మహాశివుడు



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం బసవనపల్లి శివాలయంలో కార్తీక మాసం చివరి సోమవారం పుష్కరించుకొని శివాలయంలో మహా శివుడు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహాశివునికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించి కలశాలతో ఉత్సవ విగ్రహాలను కన్నుల పండుగగా ఊరేగింపు జరిగింది. అనంతరం సాయంత్రం అశేష భక్తజనం లక్ష దీపోత్సవం నిర్వహించారు. ఓం నమశ్శివాయ నామస్మరణతో భక్తులు మొక్కలు తీర్చుకున్నారు. భక్తాదులకి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ఏఆర్ శ్రీనివాస్ రెడ్డి, మరియు కమిటీ సభ్యులు, అర్చకులు సత్యనారాయణ శర్మ, పెద్ద సంఖ్యలో భక్తాదులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

## గౌరీ శంకర ఆలయంలో ప్రత్యేక పూజలు



యాడికి, మేజర్ న్యూస్ : మండల పరిధి రాయచూరు గ్రామం శ్రీ గౌరీ శంకర ఆలయం నందు సోమవారం భక్తుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక మాసం చివరి సోమవారమును పురస్కరించుకుని అర్చకులు భక్తులు స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించారు అభిషేక అర్చనలు, గీతా పారాయణం, తదితర ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో పెద్దఎత్తునభక్తులు పాల్గొన్నారు.

## సొంత ఖర్చులతో రహదారి విస్తరణ పనులు

### మాజీ సర్పంచ్ బోధపాటి గోవిందప్ప ఆధ్వర్యంలో కంపచెట్లు తొలగింపు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పట్టణ శివారు సమ్మన్న కుంట నుంచి వెళ్లే లత్తవరం రోడ్డు ను చిన్న ముష్టూర్ మీదుగా వెళ్లే ప్రధాన జాతీయ రహదారి వరకు విస్తరించేందుకు తెదేపా నాయకులు, లత్తవరం మాజీ సర్పంచ్ బోధపాటి గోవిందప్ప చర్యలు చేపట్టారు. సోమవారం ఆయన తన సొంత ఖర్చులు వెచ్చించి రహదారి శుభ్రత పనులకు ఉపక్రమించారు. చాలా రోజులుగా రోడ్డు వినియోగంలో లేకపోవడంతో పురాతన దారి పొడవునా కంప చెట్లు పెరిగి రాకపోకలకు ఇబ్బందులు నెలకొన్నాయని తెలిపారు. దీంతో మాజీ సర్పంచ్ బోధపాటి గోవిందప్ప తన సొంత ఖర్చులతో కొంప చెట్లను తొలగిస్తున్నట్లు తెలిపారు. రహదారిని జెసిబి తో చదును చేయించారు. రెండు రోజుల్లో కొంప చెట్లతోపాటు అక్కడ నెలకొన్న ఇబ్బందులను తొలగించి రాకపోకలు సాఫీగా సాగేలా రహదారిని అందుబాటులోకి తెస్తున్నట్లు ఆయన తెలిపారు.

## నూతన సీఐని కలిసిన తెలుగుదేశం పార్టీ శ్రేణులు



**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండలం నూతన సిఐగా పదవి బాధ్యతలు చేపట్టడంతో తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని ఆయనను సన్మానించారు,గతంలో సీఐగా విధులు నిర్వహించిన సిఐ శివరాముడు సత్యసాయి జిల్లా ముదిగుబ్బకు బదిలీ కావడం జరిగినది, ఆయన స్థానంలో కడప జిల్లా స్పెషల్ బ్రాంచ్లో విధుల నిర్మిస్తున్న సిఐ రాజును కూడేరు మండలమునకు బదిలీగా ఇక్కడికి రావడంతో తెలుగుదేశం పార్టీ శ్రేణులు మండల వ్యాప్తంగా భారీగా తరలివచ్చి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చోళ సముద్రం మురళి, కడదరకుంటవడ్డే తిమ్మప్ప, ఎంఎం పల్లి దేవేంద్ర, గోటుకూరు జయరాం చౌదరి, మహమ్మద్ భాష, డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు ఎంఎం పల్లి రాజు, ఇప్పేరు దానిమీక,మరుట్ల రవి, జయపురం పరంధామ, ఇప్పేరు తిరుపతయ్య, వివిధ గ్రామాల నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు, పెద్ద ఎత్తున పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## బోధనేతర పనుల నుండి గురువులను విముక్తి చేయండి : ఎస్టియు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయులను, ప్రధానోపాధ్యాయులను బోధనేతర పనుల నుండి విముక్తి చేయాలని ఎస్టియు జిల్లా అధ్యక్షుడు ఎన్ రమణా రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ రామాంజనేయులు డిమాండ్ చేశారు. సోమవారం బెలుగుప్ప మండలములో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా హనిమి రెడ్డి పల్లి, గంగవరం, వెంకటాద్రి పల్లి, నరసాపురం, గుండ్ల పల్లి, విరపాపల్లి, యర్రగుడి, అవులన్న, మరియు బెలుగుప్ప ప్రాథమిక పాఠశాలల్లో పూర్తి చేయడం జరిగినది. ప్రస్తుతము బోధనేతర పనుల అయిన అపార్, తదితర యాప్‌ల వలన పలు పాఠశాలల్లో బోధనకు ఆటంకం కలుగుతుందని, 10వ తరగతి విద్యార్థులకు సిలబస్ పూర్తి చేయటానికి చాలా ఇబ్బంది కరంగా ఉన్నదని ఉపాధ్యాయులను బోధనకు మాత్రమే పరిమితం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడమైనది. దీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న ఆర్థిక బకాయిలు డిఎ లు, పి ఎఫ్ లోన్లు, ఫైనల్ పేమెంట్ లు, ఎపిజి ఎల్ఐసి, లోన్లు, ఫైనల్ పేమెంట్ లు, ఆర్థిక సెలవులు నగదు బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేయడమైనది. జిఓ 117ను రద్దు చేయాలని అలాగే రిటైర్ అయిన ఉపాధ్యాయుల స్థానం లో ప్రతి నెల పదోన్నతులు ఇవ్వాలని లేకపోతే గ్రామీణ ప్రాంతాలలోని 10వ తరగతి పిల్లలు తీవ్రంగా నష్ట పోతారని దాని వలన ఫలితాలలో మంచి స్కోర్ సాధించలేరన్నారు. కావున పదోన్నతులు నెల నెలా తక్షణమే ఇవ్వాలి. కెజిబివి లలో కూడా ఖాళీల స్థానాలకు స్టాఫ్ ను నియమించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎన్ రమణా రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ రామాంజనేయులు, జిల్లా ఉపాధ్యాయ వాణి కో కన్వీనర్, జి కిషోర్, మండల సీనియర్ నాయకులు ఇమామ్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.



## లేపాక్షిలో అంతర్జాతీయ మహిళ హింస నిర్మూలన దినం



**లేపాక్షి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక ఆర్జెహెచ్ ఫంక్షన్ హాలు నందు ఆర్ డి టి సంస్థ ఏరియా కోఆర్డినేటర్ జయ చంద్ర రెడ్డి ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్త్రీ హింస దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్పానిష్ దేశానికి చెందిన వ్యక్తులు పాల్గొని ప్రపంచవ్యాప్తంగా స్త్రీల పట్ల జరుగుతున్న హింసను గురించి వివరించారు. ఆ స్త్రీల పట్ల జరిగే వింసన్ హింస నిర్మూలనను ఏ విధంగా చేయాలి అని అవగాహన కార్యక్రమాన్ని భారత దేశ చట్టాల ప్రకారం స్త్రీల కు ఎన్నో మహిళా చట్టాలను పొందుపరిచారు అని వాటిని సద్వినియోగం చేసుకుంటూ సమాజంలో దేశంలో ఏ విధంగా మెలిగి ముందుకెళ్లాలని తెలియజేశారు. అంతేకాకుండా స్థానిక మండల ఏపీఎం జై చంద్ర కూడా పాల్గొని మహిళలకు ఉన్న వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిటి ఆయా గ్రామాలకు చెందిన ఆర్డిటి సిబ్బంది కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## గోరంట్లకు చెందిన వడల చంద్రారెడ్డి, గాండ్ల జెకె జగన్మోహన్, విజయ్ కుమార్ రెడ్డిలు టిడిపిలోకి చేరిక



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ధర్మవరం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో శ్రీ సత్యసాయి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు జిఎం శేఖర్ నాయకత్వంలో రాష్ట్ర విద్యా వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వై సత్య కుమార్ యాదవ్ సమక్షంలో గోరంట్లకు చెందిన వడల చంద్రారెడ్డి, గాండ్ల జెకె జగన్మోహన్, విజయ్ కుమార్ రెడ్డిలను సాధారణంగా కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన మోరుబాగల్ చేపల చెరువు వేలం పాట



**గుడిబండ మండలం న్యూస్:** మండల పరిధిలోని మోరుబాగల్‌లో చేపల చెరువు బహిరంగ వేలం పాట నిర్వహించారు.ఈ వేలం పాటలో రాజు అనే వ్యక్తి మూడు లక్షల 50 వేల రూపాయలకు వేలం దక్కించుకున్నాడు ఈ వేలంపాట కార్యక్రమంలో ఈ ఓ ఆర్ డి.నాగరాజు నాయక్,సర్పంచ్ తిప్పేస్వామి,పంచాయతీ కార్యదర్శి రాజప్ప, మరియు కాంతరాజు, వీరితోపాటు గ్రామ ప్రజలు నాయకులుతదితరులు పాల్గొన్నారు.



**కార్తీక మాసం 4వ సోమవారం సందర్భంగా అనంతపురం 3వరోడ్డు శ్రీ షిరిడి సాయి మందిరములో కార్తీక దీపోత్సవము..**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్**

## బీసీల కులగణన చేపట్టాలని కలెక్టరేట్ వద్ద నిరసన

### గ్రీవెన్స్ లో కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన బీసీ సంక్షేమ సంఘం నాయకులు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** జాతీయస్థాయిలో తలపెట్టిన జనగణనతో పాటే బీసీల కులగణనను జరిపించాలని శ్రీసత్యసాయి జిల్లా బీసీ సంక్షేమ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షుడు నామాల శంకర్ ఆధ్వర్యంలో సోమవారం పుట్టపర్తి పట్టణంలోని గణేష్ సర్కిల్ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు బీసీ నాయకులంతా కలిసి ర్యాలీగా వచ్చారు. కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ జనాభా దామాషా ప్రకారం బీసీ కులాల సంఖ్యను లెక్కించాలని కోరారు. బీసీల కులగణన చేపట్టకపోతే బీసీలు ఉద్యోగ, ఆర్థిక, రాజకీయంగా తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలపై జరుగుతున్న దాడులను అరికట్టి, బీసీల కోసం ప్రత్యేకమైన రక్షణ చట్టాన్ని తీసుకురావాలన్నారు. కాబట్టి ప్రభుత్వం తక్షణమే స్పందించి బీసీల కులగణన చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సీనియర్ నాయకులు సామకోటి ఆదినారాయణ, బీసీ ఎంప్లాయిస్ స్టేట్ జనరల్ సెక్రెటరీ చింతా నాగరాజు, జిల్లా నాయకులు, నరసింహులు, బండి వెంకటేసు,ధర్మవరం పట్టణ వైస్ ప్రెసిడెంట్ రవి,గిరక నాగేంద్ర, టైలర్ గోపాల్ ,బీసీ సంక్షేమ సంఘం జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సాయి, బెల్లం తిరుపాలు, చంద్రశేఖర్, అన్నం లక్ష్మీనారాయణ, ఎం.కాశి, చెంద్రాయుడు, నరసింహులు, ఈశ్వరయ్య, పాలిమి రాము, వడ్డే నాగభూషణ, సి.వెంకటేష్, ఎరికిల తిరుపాల్ తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు సహాయం అందించడంలో ముందు ఉంటున్నా జయన్న

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** ఆపదలో ఉన్న పేద వారికి, పేద విద్యార్థులకు నేను ఉన్నానంటూ భరోసా కల్పిస్తూ ఆర్థిక సాయం అందచేయడంలో ముందు పీఠాన నిలుస్తున్నారు జయన్న అని బాధితులు పేర్కొన్నారు. గుంతకల్లు పట్టణంలో గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో చదువుతున్న ఒక పేద విద్యార్థికి పరీక్ష ఫీజును యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్ టి జయన్న ఆర్థిక సాయం అందించి తన ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ విద్యార్థి కి మనో ధైర్యాన్ని ఇస్తూ బాగా చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. భవిష్యత్తులో కూడా ఏదైనా అవసరం ఉంటే ఖచ్చితంగా సహాయం చేస్తాను అని చెప్పారు. పరీక్ష ఫీజు కట్టడానికి ఇబ్బంది పడుతున్న విషయాన్ని ఎఐఎస్ఎఫ్ స్టూడెంట్ యూనియన్ నాయకులు వెంకట్ నాయక్ తెలిపారు. మేము సంప్రదించిన వెంటనే స్పందించి సాయం అందించినందుకు సంస్థ డైరెక్టర్ జయన్నకు స్టూడెంట్స్ యూనియన్ నాయకులు మరియు విద్యార్థి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు.



## సత్య సాయి జిల్లా
# ఆప్టా(ఎపిపిటిఎ) కార్యవర్గం ఎన్నిక

**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** సోమవారం ఏపీ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (ఎపిపిటిఎ) రాష్ట ఆంధ్రప్రదేశ్ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ శ్రీ సత్య సాయి జిల్లాకు చెందిన కార్యవర్గాన్ని ఎన్నికలు జరపడం జరిగింది. శ్రీ సత్య సాయి జిల్లా ఏపీ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (ఎపిపిటిఎ) జిల్లా అధ్యక్షునిగా శ్రీ నంబూరి వెంకటనాయుడుని, అసోసియేట్ ప్రెసిడెంట్ గా పి చిరంజీవిని జిల్లా ప్రధాన కార్యదర్శిగా మధుసూదన్ రెడ్డిని జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శిగా వై అంజన మూర్తిని, జిల్లా ఆర్థిక కార్యదర్శిగా శివ సంపత్ కుమార్ ను ఎన్నుకోవడం జరిగింది. జిల్లా కార్యదర్శులుగా ఐదు మంది ఉపాధ్యాయులని ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఏడు మందిని ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా రాష్ట్ర ఏపీ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర బాధ్యులుగా పి ఎర్రి స్వామి, ఓ ప్రసాద్, ఉదయ భాస్కర్ రెడ్డి శమంతకమణిని ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నిక ప్రక్రియకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి





కె.ప్రకాష్ రావు ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. కొత్త కార్యవర్గం నురాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీ ఏజీఎస్ గణపతి మరియు ప్రకాష్ రావు అనంతపురం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోపాల్ రెడ్డి మరియు వెంకటరత్నం అభినందించడం జరిగింది. పి ఎర్రి స్వామి, వెంకట్ నాయుడు , మధుసూదన్ రెడ్డి ఉపాధ్యాయుల సమస్య పై మాట్లాడుతూ వెంటనే ఉద్యోగులకు 25శాతం ఐఆర్ ప్రకటించాలని, పెండింగ్ బకాయిలను విడతల వారిగా చెల్లించాలని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.



## పాలసముద్రం గ్రామంలో
# టిడిపి సభ్యత్వ నమోదు

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** పెనుగొండ నియోజకవర్గం గోరంట్ల మండలం పాలసముద్రం పంచాయతీ కేంద్రంలో రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం అండ్ చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు శ్రీమతి సవితమ్మ మరియు హిందూ పురం పార్లమెంటు సభ్యులు బికె పార్థసారథి ఆదేశాల మేరకు తెలుగు దేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బాగంగా పాలసముద్రం గ్రామ పంచాయితీలో మిషన్ తాండా, పి.పి తాండా, కాటేపల్లి లోజోరుగా సభ్యత్వ నమోదు నాయకులు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాల్మీకి బోయ సాదకారిత సమితి మెంబర్ బెల్లాల చెరువు చంద్ర, మనోహర్ (క్లస్టర్ ఇంచార్జ్), వెట్టి మల్లి,లక్ష్మీనారాయణ, బెల్లల చెరువు అంజి, కాటేపల్లి అంజి, పరమేష్ నాయక్, శ్రీనివాస్ నాయక్, శంకర్ నాయక్, బాబు నాయక్, రమేష్ నాయక్, రంజిత్ నాయక్, గంగాధర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## సాగుదారులకు నష్ట పరిహారం చెల్లించాలని ధర్నా

**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండలంలోని సర్వే నెంబర్ 535లో సాగు చేస్తున్న పేదలకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నష్టపరారం చెల్లించి భూమికి బదులు భూమి ఇవ్వాలని సోమవారం ఎమ్మార్వో ఆఫీస్ ముందు సీపిఎం పార్టీ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎం కృష్ణమూర్తి మాట్లాడుతూ కూడేరు అరవ కూరు కడదరకుంట గ్రామాల పేదలు గత 40 సంవత్సరాల నుండి పెద్ద పెద్ద కొండలు గుట్టలు చదురు చేసుకుని సాగు చేసుకుని సాగుకు ఉపయోగ పడరకంగా సాగులోకి తెచ్చారన్నారు. అయితే అప్పటినుంచి రెవెన్యూ అధికారులకు పెట్టు ఎన్నిసార్లు అర్జీలు పెట్టుకున్న పట్టాలు ఇవ్వాలని ఆన్లైన్ నమోదు చేయాలని రెగ్యులర్గా అధికారులకు మెమొరాండాలు విన్నవిచ్చు కున్నప్పటికీ ఇప్పటివరకు వాళ్లకు న్యాయం చేయలేదు అన్నారు, ఇప్పటికైనా అందులో సాగు చేసినటువంటి పేదలకు విచారణ జరిపించి సాగులో ఉన్న ప్రతి ఒక్కరికి 2013 భూ సేకరణ చట్టం ప్రకారం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్ కరీం సాబ్, సహాయ కార్యదర్శి కే వెంకటేశులు, నాయకులు చిదంబరమ్మ, అలివేలమ్మ, శ్రీనివాసులు, రామాంజనేయులు, గంగాధర, చౌడన్న, పరమేష్ అమ్మ దుర్గాదేవి తదితరులు సాగుదారులు పాల్గొన్నారు.



## అర్హులందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలి - సీపీఐ

**కూడేరు, మేజర్ న్యూస్ :** అర్హులైన పేదలందరికి. ఇంటిస్థలాలు ఇవ్వాలని. సోమవారం తహసీల్దార్ కార్యాలయములో తహసీల్దార్‌కు సీపీఐ రైతుసంఘం నాయకులు. వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లా డుతూ మండలములో అనేక మంది ఇళ్ల స్థలాలు ఇళ్ళు లేక అద్దె ఇండ్లలో కాపురం చేస్తున్నారన్నారు. కూలీ పనుల కెళ్ళి జీవనం సాగించే కూలీలకు అద్దె చెల్లించడానికి తీవ్ర ఇబ్బందులు పడుతూ జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు. వెంటనే అర్హులను గుర్తించి ఇళ్ల స్థలాల ఇచ్చి ఇళ్ళు నిర్మించాలని నిరుపేదలతో కలిసి వినిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమములో ఆనంత వెంకట రెడ్డి కాలని శాఖ కార్యదర్శి ధనరాజ్, నాయకులు ముత్యాలన్న, పద్మావతి, యెర్రెమ్మ, అంజినప్ప తదితరులు. పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్పకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెలుగుదేశం నాయకులు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** హిందూపురం మాజీ పార్లమెంటు సభ్యులు, మాజీ మంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నిమ్మల కిష్టప్పకి గోరంట్ల తెలుగుదేశం నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బర్త్డే కేకును కట్ చేసి ఆయనకు తినిపించి దృశ్యాలతో సన్మానించి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప పై భగవంతుని ఆశీస్సులు ఉండాలని ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని తెలుగుదేశం నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్, జిల్లా మైనార్టీ కార్యదర్శి అజంతుల్లా, సయ్యద్ జైనులా, టవల్ నరసింహులు, కమలవాండ్లపల్లి శ్రీనివాసులు, డీలర్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రెస్ క్లబ్ నిర్మాణ పూజా కార్యక్రమం



**లేపాక్షి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో ని పంచాయతీ కార్యాలయపు ఆవరణములో నూతనముగా నిర్మిస్తున్న ప్రెస్ క్లబ్ నిర్మాణ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆయా రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు. అంతేకాకుండా అన్ని ప్రభుత్వాలు శాఖలకు చెందిన అధికారులు హాజరయ్యారు. స్థానిక ఎమ్మార్వో సౌజన్య లక్ష్మితో పూజా కార్యక్రమాన్ని నిర్వహించి నిర్మాణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండలములోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు మండల పాత్రికేయ బృందం పాల్గొన్నారు.

# మొక్కలను నాటి సంరక్షించాలి
## - ఏపీఓ అనిల్ కుమార్ రెడ్డి

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటి సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని ఏపీఓ అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని నిమ్మలకుంట గ్రామములో ప్రాథమిక పాఠశాల యందు ఉపాధి హామీ పథకము ద్వారా ఇన్స్టిట్యూషన్ ప్లాంటేషన్ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. పాఠశాల ఆవరణములో పిచ్చి మొక్కలను గ్రామస్తుల సహకారంతో తొలగించిన మొక్కలను నాటి సంరక్షణ చేయుట కోసం ఉపాధి హామీ క్రింద రూ.1,20,000ల ఖర్చు చేయడం జరుగుతుందని వారు తెలిపారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా అంబుష్ మెన్ శివారెడ్డి మొక్కలను నాటే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ఇలాంటి కార్యక్రమాలను విరివిగా చేపట్టి, కాలుష్య నివారణ కోసం అందరూ కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ వేణుగోపాల్ టిఏ చంద్రకళ, పంచాయతీ కార్యదర్శి జయంత్ రెడ్డి, చంద్రశేఖర్, గ్రామ నాయకులు, ప్రజలు, కూలీలు పాల్గొన్నారు.



## అనంతేశ్వర స్వామి ఆలయంలో ఏకవార రుద్రాభిషేకం..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** కార్తీక మాసం నాలుగవ సోమవారం సందర్భంగా శ్రీ అనంతేశ్వర స్వామి వారికి ఏక వార రుద్రాభిషేకం, జలాభిషేకం, పంచామృత అభిషేకం భక్తుల స్వహస్తాలతో నిర్వహించారు. మహా మంగళహారతి అనంతరం భక్తులకు ప్రసాద వితరణ గావించారు. ఈ పూజా కార్యక్రమంలో భక్తులు విరివిగా పాల్గొని స్వామివారి కృపనకు పాత్రులయ్యారు. కార్యక్రమంలో ఆలయ ప్రెసిడెంట్ జూటూరు అరవింద్, వైస్ ప్రెసిడెంట్ దేవరాజు, సెక్రటరీ కలవల మల్లికార్జున, ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ ం
## - హెడ్మాస్టర్ శైలజ



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగదినోత్సవం ఉత్సవాల వేడుకలు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందని ప్రధానోపాధ్యాయురాలు శైలజ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు సునీత విద్యార్థులతో నమూనాలను తయారు చేయించి ప్రదర్శించారు అని తెలిపారు. విద్యార్థుల యొక్క ఆలోచన విధానం, ప్రతిభ జాతీయ భావనలతో కలిగిస్తూ జాతి ఐక్యతకు తోడ్పడే విధంగా నమూనాలు ఉన్నాయని తెలియజేశారు. రాజ్యాంగ హక్కులు బాధ్యతలు, భారత దేశ ప్రజల జీవన విధానంలోని అంశాలతో కూడుకున్న నమూనాలని, టీచర్ సునీత ప్రోత్సహిస్తూ సృజనాత్మకతను కలిగించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రశంసిస్తూ భవిష్యత్తులో రాజ్యాంగ నిబంధనలు అందరూ పాటించి మెలగాలని తెలిపారు. విద్యార్థులు ఉన్నత స్థాయి భారత వ్యవస్థ కోసం కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హిందీ పండిట్ వేణుగోపాల్, హేమలత, శ్రీనివాసులు, రామకృష్ణారెడ్డి హరికృష్ణ, ప్రసాద్, నాగేంద్ర, నాగరాజు పాల్గొన్నారు.





### చెలిమి ఆంజనేయ స్వామి దేవాలయంలో...

# వైభవోపేతంగా దీపోత్సవ కార్యక్రమం

- మహోన్నతమైన ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉంది
- హాజరైన మంత్రి సత్య కుమార్ యాదవ్, జనసేన నాయకులు మధు

**ధర్మవరం మేజర్ న్యూస్:** చెలిమి ఆంజనేయ స్వామి దేవాలయ విశిష్టతలు తెలుసుకున్న తర్వాత ఈ మహత్ కార్యక్రమంలో తాను పాల్గొని దీపోత్సవం నిర్వహించడం తనకు ఎంతో ఆనందభరితంగా ఉందని మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని అత్యంత పురాతన దేవాలయంగా ఖ్యాతి పొందిన చెలిమి ఆంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన కార్తీకదీపం స్థూపం ఆవిష్కరణ కార్యక్రనానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అత్యంత సుందరీకరణతో ఏర్పాటుచేసిన ఆంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన దీపోత్సవం కార్యక్రమం తో పాటు స్థూపం ఆవిష్కరణలో స్వయంగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వేలాది మంది భక్తాదులు పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్తి కుమార్ యాదవ్ మాట్లాడుతూ 200 సంవత్సరాల చరిత్ర గల చెలిమి సీతారామాంజనేయ స్వామి దేవాలయం పాడుబడిపోవడంతో ఎందరో దాతలు పట్టణవాసులు ఐక్యంగా ముందుకు వచ్చి ఈ పాటుబడిన దేవాలయాన్ని అత్యంత సుందరీ కారణంగా తీర్చిదిద్దడం వారికున్న భక్తి భావానికి నిదర్శనం అన్నారు. ధర్మవరంలో దాతలకు కొదవ లేదనడానికి ఇటువంటి దేవాలయాన్ని ఎంతో అందంగా తీర్చిదిద్ది మరుగున పడిపోయిన ఈ దేవాలయాన్ని బాహ్య ప్రపంచం లోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. ఇటువంటి ఆలయం చుట్టూ భక్తుల సౌఖ్యార్యాత్రం హిస్టారికల్ స్థలంగా తీసుకువచ్చి ప్రతి భక్తాదులు ఇక్కడ దర్శనం చేసుకోవడంతో పాటు మానసిక ఉల్లాసాన్ని మనశ్శాంతిని తీసుకొచ్చేలా ఆలయం చుట్టూ అహ్లాదకరమైన రీతిలో ఏర్పాటు చేయాలని అందుకు తమ వంతు సహకారం ఉంటుందన్నారు. ఈ దేవాలయంపై కూడా ఎన్డీఏ కూటమి ప్రత్యేక మీరు పేర్కొన్నట్లు సమస్యలను కూడా పరిష్కరించే దిశగా ముందుకు తీసుకెళ్తామని ఆయన హామీ ఇచ్చారు. మంత్రి వెంట ఏపీ సీడ్స్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కంతం కాటమయ్య, టిడిపి పట్టణ అధ్యక్షులు పరిచే సుధాకర్, బిజెపి నాయకులు సతీష్ కుమార్ పాల్గొనగా ఈ కార్యక్రమంలో చెలిమాంజనేయ స్వామి కమిటీ గౌరవాధ్యక్షులు పల్లెం వేణుగోపాల్ గద్దం పార్థసారథి, చెలిమి అభివృద్ధి కమిటీ అధ్యక్షులు బండారు శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు డిఎం సుందరేషన్, , కార్యదర్శి లక్ష్మీ నాథ్, కోనేటి వెంకటేష్, జి వి. ప్రసాద్, నరసింహులు రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మొదటి రోడ్డు శివాలయంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రత్యేక పూజలు

- కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా ప్రత్యేక పూజలు
- జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, టిడిపి నాయకులతో కలిసి స్వామివారి దర్శనం
- ఆలయ మర్యాదలతో ఎమ్మెల్యే దగ్గుపాటికి స్వాగతం

అనంతపురం మేజర్ న్యూస్ : అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ నగరంలోని మొదటి రోడ్డు శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా సాయంత్రం వేళ ఆయన కాశీ విశ్వేశ్వరున్ని దర్శించుకున్నారు. తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరితో పాటు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ఆయన ఆలయానికి వెళ్లారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. శివాలయంలో ప్రత్యేక పూజల అనంతరం వారికి వేద పండితులు ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో దీపోత్సవంలో పాల్గొని, స్వామి వారి ఎదుట దీపం వెలిగించారు. ఆలయంలో అఖండ జ్యోతిని వెలిగించారు. అత్యంత పురాతన ఆలయంగా ఉన్న కాశీ విశ్వేశ్వర కోదండరామ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం చాలా



సంతోషంగా ఉందన్నారు. అర్బన్ నియోజకవర్గ ప్రజలకు అంతా మంచే జరగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ పూజ కార్యక్రమాలలో వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ మూర్తి, ధరూర్ ఓబల్ నాయుడు, నెట్టేం బాలకృష్ణ టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అహుడా ఛైర్మన్ టీసీ వరుణ్‌కు ఎమ్మెల్యే దగ్గుపాటి శుభాకాంక్షలు

- **టీసీ వరుణ్ పదేళ్ల పాటు పడ్డ కష్ట ఫలితానికి ఈ పదవి వచ్చింది**
- **ఆయన కచ్చితంగా ఈ పదవికి వన్నె తెస్తారు.. ఎమ్మెల్యే దగ్గుపాటి**

అనంతపురం మేజర్ న్యూస్ : అహుడా ఛైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన టీసీ వరుణ్ కు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ శుభాకాంక్షలు తెలియజేశారు. సోమవారం వరుణ్ ప్రమాణస్వీకారోత్సవంలో ఎమ్మెల్యే దగ్గుపాటి పాల్గొన్నారు. తన ఛాంబర్ లో వరుణ్ ని కలిసి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. అహుడా పై ఉన్న అపనమ్మకాన్ని తొలగించి.. స్థలం కొనే సామాన్యులకు న్యాయం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ.. టీసీ వరుణ్ పదేళ్ల పాటు పడిన కష్టానికి ప్రతిఫలంగా అహుడా పదవి వచ్చిందన్నారు. ఆయన ఈ పదవికి అన్ని విధాలుగా న్యాయం చేస్తారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకుడు గంగారామ్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు జనసేన నాయకులు పాల్గొన్నారు.



## శ్రీ చైతన్యలో సేఫ్ ఇండియా ప్రోగ్రాం..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం హౌసింగ్ బోర్డ్ కాలనీ శ్రీ చైతన్య బాలికల రెసిడెన్షియల్ స్కూల్ లో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా సేఫ్ ఇండియా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏ.జి.ఎం సుబ్బారెడ్డి పచ్చజెండా ఊపి ర్యాలీని ఆరంభించారు. చిన్నారులు ప్లాక్ కార్డ్సుతో కాలనీ వీధులలో నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. విద్యార్థి దశ నుండి ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన పెంపొందించుకోవాలని ఏజీఎం సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సమీనా ఖాన్, వైస్ ప్రిన్సిపల్ షమీన, అకాడమిక్ కోఆర్డినేటర్ రాధాకృష్ణ, డీన్ సత్యనారాయణ, చంద్రమోహన్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు చర్యలు - సీఐ శివరాముడు



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : ముదిగుబ్బ పట్టణ సర్కిల్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ, అసాంఘిక కార్యకలాపాల నిరోధానికి, ట్రాఫిక్ నియంత్రణకు ప్రాధాన్యత ఇస్తామని సోమవారం పట్టణ సీఐ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన శివ రాముడు విలేకరుల సమావేశంలో తెలిపారు. పట్టణంలో ప్రధానంగా ఉన్న ట్రాఫిక్ రద్దీని నిరోధించడానికి, ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. పాదాచారులు, వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా తోపుడుబండ్లను నియం త్రిస్తామన్నారు. రహదారిపై వాహనాలు నిలిపిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. గతంలో ఈ ప్రాంతం లో విధులు నిర్వహించినందున స్థానిక పరిస్థితులు పై తనకు అవగాహన ఉందన్నారు. ప్రజలు ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో శాంతి భద్రతల పరిరక్షణకు చర్యలు తీసుకుంటామన్నారు.

## నేడు కలెక్టరేట్ ఎదుట ధర్నాను జయప్రదం చేయండి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: నగరంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో సిపిఐ అనుబంధ సంఘాల సమావేశం సోమవారం ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎస్ రాజేష్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్




కోడులను రద్దు చేయాలని, కనీస వేతనం రూ. 26,000 పెంచాలని డిమాండ్ చేశారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, మూడు నల్ల చట్టాలను రద్దు చేయాలని, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి జే రాజారెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సీ.మల్లికార్జున,చెన్నప్ప యాదవ్, వ్యవసాయ కార్మికుల జిల్లా కార్యదర్శి బి కేశవరెడ్డి, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి పద్మావతమ్మ, గిరిజన సమైక్య రాష్ట్ర నాయకులు రామాంజనేయులు, చేతి వృత్తిదారుల సమైక్య జిల్లా కార్యదర్శి లింగమయ్య,ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సంతోష్ కుమార్, ఏఐటియుసి నగర అధ్యక్ష కార్యదర్శులు జి చిరంజీవి,వి.కృష్ణుడు, ఇన్సఫ్ జిల్లా నాయకులు చాంద్ బాషా,కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి రామాంజనేయులు, రైతు సంఘం నాయకులు బండి రామకృష్ణ,చలపతి, మధు, వెంకటరమణ,ప్రజానాట్యమండలి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పిటీషన్ల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వండి

**- జిల్లా ఎస్పీ పి.జగదీష్ - ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 82 పిటీషన్లు**

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చిన పిటీషన్ల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశించారు. స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో సోమవారం జిల్లా ఎస్పీ " ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" ( పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రస్సల్ సిస్టం ) కార్యక్రమాన్ని



నిర్వహించారు. జిల్లా నలమూలల నుండీ విచ్చేసిన ప్రజలతో ఎస్పీ ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలపై అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. భార్యాభర్తల గొడవలు, కుటుంబ సమస్యలు, రస్తా వివాదాలు, తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు అదనపు ఎస్పీ అడ్మిన్ డి.వి.రమణమూర్తి, మహిళా డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషా, పాల్గొన్నారు.

# నివాస గృహాలకు పట్టాదారు పాసుపుస్తకం జారీ

## - లబ్ధిదారులను భయభ్రాంతులకు గురి చేస్తున్న ఆక్రమణదారులు
## - భూసేకరణ ద్వారా ప్రభుత్వం పంపిణీ చేసిన ఇళ్ల స్థలాలు - లేఔట్ వేసి ఇళ్ల పట్టాలు పంపిణీ



గాండ్లపెంట, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో తహసిల్దార్ బాబు రావుకు కటారుపల్లి క్రాస్ గ్రామ ప్రజలు ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2008-09 సంవత్సరంలో ఇల్లు లేని దరఖాస్తు చేసుకున్న అర్హులైన పేదలందరికీ ప్రభుత్వం భూసేకరణ ద్వారా సర్వే నెంబర్ 521-2 లో కొనుగోలు చేసి 2010 సంవత్సరంలో అర్హులైన లబ్ధిదారులకు దాదాపు 40 మందికి పైగా ఇళ్ల పట్టాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అందులో కొన్ని ప్లాట్లు ఖాళీగా ఉండటంతో వాటిని ఇష్టానుసారంగా విక్రయాలు జరిపి వేలకు వేల రూపాయలు అడ్డగోలుగా సొమ్ము చేసుకున్నారని, ల్యాండ్ ఆక్వేషన్ ద్వారా కొనుగోలు చేసి నిరుపేదలకు ఇంటి పట్టాలు పంపిణీ చేయగా, ఆ భూమిని 2019 డిసెంబర్ 6వ తేదీన కటకం లక్ష్మీదేవి భర్త కటకం కృష్ణారెడ్డి పేరిట రెవెన్యూ అధికారులు పట్టాదారు పాసు పుస్తకం జారీ చేయడంతో, ఆ భూమి తమదే అం టూ అక్రమార్కులు పెట్రేగిపోతున్నారు. ఇదిలా ఉండగా ఆదివారం కావేటి రాము అను లబ్ధిదారుడు ఇంటి వెనకాల భాగాన ప్రభుత్వం మంజూరు చేసినటువంటి ఆవుల గోకులం షెడ్డు నిర్మాణం పనులు సాగిస్తుండగా అతనిపై కొందరు పనులను ఆపివేయాలని ఆ భూమి తమదేనంటూ అతనిపై దాడి చేసినట్లు బాధితుడు తెలిపాడు. అదేవిధంగా రెడ్స్ సంస్థ వాళ్లు అదే సర్వే నంబర్ 521-2 లో 50 సెంట్లు 2008లో రిజిస్టర్ చేసుకోగా ఆ భూమిని కూడా జులై 10 2018 సంవత్సరం లో కటకం నారాయణమ్మ భర్త ఓబులరెడ్డి పేరు మీద పట్టా పాస్ పుస్తకం జారీ చేయటంతో సదరు సంస్థ నిర్వాహకులు కూడా తహసిల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు అందజేశారు. సంబంధిత సమస్యపై సమగ్ర విచారణ జరిపి నివేదికను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తహసిల్దార్ బాబు రావు బాధితులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాధితుడు రాము, నరసింహులు (చిన్నోడు), దొనకొండ ఆనంద్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# శరీర ప్రకృతిని మొబైల్ యాప్ ద్వారా తెలుసుకోండి

## - నేడు ప్రధానమంత్రి చే ప్రకృతి పరిరక్ష యాప్ ప్రారంభం - డాక్టర్ లావణ్య.

**పరిగి మేజర్ న్యూస్ :** కాలానుగుణంగా శారీరక సామర్థ్యత వాతావరణ మార్పులు ఆహారం జీవనశైలి తో ముడిపడిన ఆరోగ్యం ప్రకృతి అనగా శరీర, మానసిక తత్వం. ఈ ప్రకృతిని బట్టి మనుషులకు జబ్బులు రావడం రాకపోవడం అనేవి జరుగుతూ ఉంటాయి. మన శరీర ప్రకృతిని అనుసరించి మనం ఆహారం, జీవనశైలి అలవాటు చేసుకుంటే రోగాలకు దూరంగా ఆరోగ్యంగా ఉండొచ్చు అని భారతీయ వైద్యశాస్త్రమైన ఆయుర్వేదం చెబుతుంది. ఈ విషయాన్ని గ్రహించిన భారత ప్రభుత్వ ఆయుష్ డిపార్ట్మెంట్ వారు దేశమంతా పౌరులు తమ శరీర ప్రకృతిని తెలుసుకోవడానికి కోసం దేశ్ కా ప్రకృతి పరీక్షన్ అభియాన్ అనే కార్యక్రమాన్ని చేపట్టినట్లు డాక్టర్ లావణ్య తెలిపారు. దానిలో భాగంగా ఈ నెల 26 మంగళవారం రోజు గౌరవ భారత ప్రధాన మంత్రి గారిచే" ప్రకృతి పరీక్షణ్" అనే ఒక మొబైల్ అప్లికేషన్ ప్రారంభిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ మొబైల్ ఫోన్ అప్లికేషన్ ద్వారా ప్రజలు తమ తమ శరీర ప్రకృతిని తెలుసుకొని దాని ద్వారా ఆ ప్రకృతి అనుసరంగా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు మరియు వచ్చిన జబ్బులు త్వరగా తగ్గేటట్టు చేసుకోవచ్చు. ఈ శరీరక ప్రకృతిని తెలుసుకోవడానికి కోసం ప్రజలు తమ దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలలు, అర్హత కలిగిన ఆయుర్వేద వైద్యులు మరియు దగ్గరలో ఉన్న ఆయుర్వేద కళాశాలలకు తమ స్మార్ట్ ఫోన్ తో వెళితే అక్కడ వైద్యులు ప్రకృతి పరీక్ష అనే మొబైల్ అప్లికేషన్ ద్వారా ప్రకృతి వివరాలు తెలియజేయడం జరుగుతుంది.

కాబట్టి ప్రజలు అవకాశాన్ని వినియోగించుకొని దగ్గర్లో ఉన్న ఆయుర్వేద వైద్యశాలలకు స్మార్ట్ ఫోను తీసుకొని పోయి తమ శరీర ప్రకృతి తెలుసుకొని తమ శరీర ప్రకృతికి అనుగుణంగా నడుచుకొని జబ్బులు రాకుండా చూసుకోవాలని ఆయుష్ డిపార్ట్మెంట్ తరపున ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల సేవామందిర్ వైద్యురాలు డా జి.లావణ్య తెలిపారు.

# అభివృద్ధి కోసం ఎంత దూరమైనా వెళ్తా

## - శివుడి విగ్రహ ఏర్పాటుకు మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి భూమిపూజ

తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి పట్టణాభివృద్ధి కోసం మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి అభివృద్ధి పనులకు సోమవారం భూమి పూజ చేశారు. ఇందులో భాగంగా తాడిపత్రి పట్టణ పరిధిలోని అనంతపురం రోడ్ లో 20 అడుగులతో శివుడి విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాడిపిత్రిని అందంగా తీర్చిదిద్దడం కోసం పట్టణనలువైపులా చుక్కలూరు రోడ్ లో గ్రానైట్ మిషన్, కార్మికుడు తొ కూడిన విగ్రహ%శీ%, సజ్జలదీన్నే రోడ్డు సర్కిల్ లొ మూడు మతాలతో కూడిన విగ్రహాన్ని, కడప రోడ్లు లొ గ్లోబుతో కూడిన గ్రీనరీ విగ్రహాలుఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.తాడిపత్రి ప్రజల కోసం, ఊరు అభివృద్ధి కోసం ఎంత దూరమైనా వెళ్తానని అన్నారు. జనవరి ఒకటో తేదీ నుంచి తాడిపత్రిలో కొత్త రూల్స్ తెస్తున్నట్లు తెలిపారు. వీటికి సంబంధించి అతి త్వరలో పాంప్లెట్స్ విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి కౌన్సిలర్లు,పలువురు టిడిపి నాయకులు, జెసి అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున



# భక్తరపల్లి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల సమీక్ష సమావేశం

మడకశిర మేజర్ న్యూస్:మండల పరిధిలోగల భక్తరపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు డిసెంబర్ 13వ తేదీ నుండి జరుగును ఈ బ్రహ్మోత్సవాల బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల గురించి సమీక్ష సమావేశం నిర్వహించిన టీటీడీ బోర్డు మెంబర్ మరియు మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు మరియు తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి. పాల్గొన్నారు.



# అహుడా చైర్మన్ గా టీసీ వరుణ్ పదవి బాధ్యతలు చేపట్టడంతో దశాబ్దపు కల నెరవేరింది

## జనసేన భగత్ సింగ్ విద్యార్థి విభాగం సిద్దు



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అహుడా చైర్మన్ గా టీసీ వరుణ్ పదవి బాధ్యతలు చేపట్టడంతో దశాబ్దపు కల నెరవేరిందని జనసేన భగత్ సింగ్ విద్యార్థి విభాగం సిద్దు అన్నారు. సోమవారం నిర్వహించిన ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి సిద్దు పెద్ద సంఖ్యలో తరలివచ్చి టీసీ వరుణ్ కు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో ఆయన ఇలాంటి పదవులు మరిన్ని అధిరోహించాలని సిద్దు ఆకాంక్షించారు.

# డిపిఓ ఆకస్మిక తనిఖీలు...

## - హౌస్ టు హౌస్ జియో ట్యాగింగ్ పై సమీక్ష



అనంతపురం, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా పంచాయతీ అధికారి నాగరాజ నాయుడు విస్తృతంగా ఆకస్మిత తనిఖీ నిర్వహిస్తున్నారు. సోమవారం కళ్యాణ దుర్గంలో జిల్లా గ్రీవెన్స్ లో పాల్గొనేందుకు వెళ్లిన ఆయన నియోజకవర్గంలోని మండల విస్తరణ అధికారులతో స్థానిక ప్రజా పరిషత్ కార్యాలయంలో స్వర్ణ పంచాయతీ పోర్టల్ ఇంటి పన్ను వివరాల కంప్యూటరీకరణ, హౌస్ టు హౌస్ జియో ట్యాగింగ్ సర్వేపై సమీక్ష సమావేశం నిర్వహించారు. నిర్దేశించిన గడువులోపు పూర్తిచేయాలని ఆదేశించారు. అనంతరం ఆత్మకూరు మండలం పంపనూరు గ్రామపంచాయతీలో ఇంటి పన్ను వివరాలు, జియో ట్యాగింగ్ సర్వే గురించి ఆరా తీశారు. సచివాలయం ఉద్యోగులంతా తప్పనిసరిగా నిర్ణీత కాలంలో బయోమెట్రిక్ హాజరు తప్పనిసరిగా వేయాలని ఆదేశించారు.

# ఏరియా కో ఆర్డినేటర్‌కి సన్మానం



తనకల్లు, మేజర్ న్యూస్ : మండలంలోని శ్రీ చౌడేశ్వరి మండల వెలుగు సమాఖ్య కార్యాలయంలో సోమవారం కొత్తగా ఒడిసి క్లస్టర్ ఏరియా కోఆర్డినేటర్ గా బాధ్యతలు చేపట్టిన కె.రవీంద్ర కు కార్యాలయ సిబ్బంది ఏపీఎం జయంతి ఆధ్వర్యంలో అపూర్వ స్వాగతం ఏర్పాటు చేసి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా మండల సమాఖ్య సమావేశంలో ఏసీ రవీంద్ర మాట్లాడుతూ మండలంలో అన్ని మహిళా సంఘాలకు ఆర్థిక తోడ్పాటు చేసి, వారి జీవనోపాదులు పెంచి డ్వాక్రా సంఘాల గ్రేడింగ్ శాతం పెంచే విధంగా తోడ్పాటు ఇస్తామని అన్నారు. ఈ కార్య క్రమంలో సీసీ లు ప్రవీణ్, నాగార్జున, భాస్కర్, జహా రబీ, వీఓఏలు లక్ష్మి నారాయణ, రామకృష్ణ రామచంద్ర, భాగ్యమ్మ, విఓ లీడర్స్ పాల్గొన్నారు.

# అయ్యప్ప, శివ, భవాని మాలదారులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో బిక్ష ఏర్పాటు

## మొదటి రోడ్డు శివాలయంలో భక్తి, శ్రద్ధలతో కార్యక్రమం

## మాలదారులకు స్వయంగా భోజనం వడ్డించిన ఎమ్మెల్యే దగ్గుపాటి



అనంతపురం మేజర్ న్యూస్ : కార్తీక మాసం సోమవారం రోజు సందర్భంగా అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్యాత్మిక సేవలో గడిపారు. నగరంలోని మొదటి రోడ్డు కాశీ విశ్వేశ్వర కోందడ రామాలయంలో అయ్యప్ప, శివ, భవానీ మాలదారులకు అన్నదానం చేశారు. స్థానిక టీడీపీ నాయకులు, ఆలయ నిర్వాహకులతో కలిసి ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ముందుగా ఆలయంలో అయ్యప్ప, కాశి విశ్వేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాలదారులకు తన సొంత ఖర్చులతో అన్నదానం చేశారు. ఎమ్మెల్యే దగ్గుపాటి స్వయంగా మాలదారులకు భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా దగ్గుపాటి మాట్లాడుతూ పవిత్ర కార్తీక సోమవారం రోజున మాలదారులకు అన్నదానం చేయడం తన అదృష్టంగా భావిస్తున్నట్టు తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితంలో ఆధ్యాత్మికత అన్నది ఉండాలని.. అది మనిషిని సన్మార్గంలో నడిపిస్తుందని దగ్గుపాటి అభిప్రాయపడ్డారు.

### నిర్వాసితుల పట్ల విపక్షత మాని

# పునరావాసం కల్పించండి : సిపిఎం

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్** : గోరంట్ల మండల పరిధిలోని కోన సముద్రం వద్ద ఏర్పాటుచేసి నా సన్, బెల్ , ఎయిర్ బస్, కంపెనీలకు భూములు, నివాసాలు కోల్పో యిన నిర్వాసితుల పట్ల వివక్షమాని పునరవా సం కల్పించాలని సిపిఎం నాయకులు సోమవారం ఆర్డిఓ కార్యాలయం ముందు బైఠాయించి పలు డిమాండ్లతో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్ మాట్లాడుతూ పాలసముద్రం గ్రామానికి చెందిన పేద చిన్న సన్న కారు దళిత మైనారిటీ బిసి వర్గాల రైతులు నాసన్, బెల్ , ఎయిర్ బస్సుల కోసం భూములు కోల్పోయి నిర్వాసితులయ్యారని, మూడు సంవత్సరాల నుండి ఆర్ అండ్ ఆర్, ప్యాకేజీ కోసం ఆఫీసుల చుట్టూ తిరుగుతు న్నారని, 2013 భూ సేకరణ చట్టం ప్రకారం ప్యాకేజ్ అమలు పరుస్తూ పెనుకొండ ఆర్డీవో %=.జ.చీూ. ఖ% / 993 / 2020 తేదీ 25.10.2024 ప్రకారం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ చెల్లింపులకు చర్యలు తీసుకొని 2019 సంవత్సర %+.ూ.చీూ%. 350 మేరకు ఇవ్వాలని వారు కోరారు. 2018లో 58 మందిని అర్హులుగా గుర్తించి ఇప్పటికీ పునరావసం డబ్బులు చెల్లించలేదని, భూ సేకరణ సందర్భంగా మంజూరు చేసిన



అవార్డులలో ఇప్పటికి పునరావాసం కోసం ఇంకా పరిగణలోకి తీసుకొని అవార్డులు నాలుగు ఉన్నాయని అందులో సుమారు 110 మంది ఉన్నారని వీటి పట్ల అధికారులు వివక్ష చూపించి కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్వాసితులు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేస్తున్న అధికారుల బాధ్యత మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు ఉందని విమర్శించారు. అనంతరం పెనుకొండ సబ్ కలెక్టర్, ఆర్డీవో, ఆర్ అండ్ ఆర్ కమిషనర్ విజయవాడ వారికి ఇచ్చిన ఉత్తర్వుల నకలు కాపీలతో ఆర్డీవో కి వినతి పత్రం అందజే శారు. విజ్ఞప్తిని స్వీకరించిన ఆర్డీవో మాట్లాడుతూ భూములు కోల్పోయి నోటిఫికేషన్ లో పేర్లు ఉన్న ప్రతి ఒక్కరిని అర్హులుగా గుర్తిస్తామని అందుకు సంబం ధించిన నివేదికను జాయింట్ కలెక్టర్ వారికి పంపించామని పాలసముద్రం గ్రామాన్ని డిసెంబర్ 7న సందర్శించి ప్రతి ఒక్కరికి పునరావాసం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ కోశాధికారి సాకే వెంకటేశులు , జిల్లా కమిటీ సభ్యులు స్వర్ణలత , భవన నిర్మాణ కార్మిక సంఘం పెనుగొండ నియోజకవర్గ కార్యదర్శి కొండా వెంకటేశులు , వ్యవసాయ మహిళా కార్మిక సంఘం నాయకులు మామిళ్ళకుంట రమాదేవి , వెంకట లక్ష్మమ్మ , వెంకట రాముడు , గంగమ్మ , సుజాతమ్మ , అచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై సిపిఐ అలుపెరగని పోరాటాలు

### - జిల్లా కార్యదర్శి సీ .జాఫర్

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేసిన చరిత్ర సిపిఐకే దక్కుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి సి జాఫర్ పేర్కొన్నారు. నగరంలోని వివిధ కాలనీల నుంచి దాదాపు 120 కుటుంబాలు సోమవారం నగరంలోని నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ లో సిపిఐ లో చేరారు. వీరికి జిల్లా కార్యదర్శి సి జఫర్ పార్టీ కండువాలు వేసి సాధారంగా ఆహ్వానించారు. ఈ సమావేశానికి సిపిఐ నగర సహా కార్యదర్శి అలిపిర అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ జిల్లా సహాయ కార్యదర్శి పి. నారాయణ స్వామి, నగర కార్యదర్శి శ్రీరాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు లింగమయ్య సహాయ కార్యదర్శి రమణ ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సంతోష్ కుమార్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పేద ప్రజలు, కష్టజీవులు, కర్షకులు, కార్మికుల సిపిఐ సుదీర్ఘ పోరాటాలు, త్యాగాలతో నిర్మితమైన ఎర్ర జెండా పార్టీకి ఎదురులేదని, మరో వందేళ్లైనా చెక్కు చెదరకుండా అజేయంగా నిలుస్తుందని నిరంతరం సమరశీల పోరాటాలు సాగిస్తున్న




సిపిఐ ఒక ప్రాంతానికో ఒక వర్గానికో పరిమితమైన పార్టీ కాదని స్పష్టం చేశారు. పార్టీ పటిష్ఠతకోసం శక్తివంచన లేకుండా క్రమశిక్షణతో కృషి చేస్తామన్నారు. పీడిత ప్రజల సమస్యల పరిష్కారం కోసం సిపిఐ ముందుంటుందన్నారు. నగరంలో దౌర్జన్యపరులకు భు దళారులకు, కబ్జాదారులకు వ్యతిరేకంగాసిపిఐ పోరాడుతుందన్నారు. రాబోయే కాలంలో కాలనీల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు సిపిఐ ఉద్యమిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ,నగర కార్యవర్గ సభ్యులు రాజు, నాగప్ప, ఏఐటీయూసీ నాయకులు భాషా, నల్లప్ప, అభ్యుదయ శాఖ కార్యదర్శి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి యువ ఉత్సవ్‌ను విజయవంతం చేయాలి

### - యువతకు ఎమ్మెల్యే కందికుంట పిలుపు

కదిరి, మేజర్ న్యూస్: భారత ప్రభుత్వం,యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ, నెహ్రూ యువ కేంద్రం, అనంతపురం జిల్లా బ్లూ మూన్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఈ నెల 26, 27 వ తేదీ కదిరి బ్లూ మూన్ విద్యాసంస్థలలో జరుగుతున్న జిల్లా స్థాయి యువ ఉత్సవ్ పోస్టర్లను కదిరి శాసన సభ్యులు కందికుంట వెంకట ప్రసాద్, బ్లూ మూన్ విద్యాసంస్థల చైర్మన్, శివశంకర్ నెహ్రూ యువ కేంద్రం ప్రోగ్రాం ఇంచార్జ్ జి. శ్రీనివాసులు జాతీయ యువజన అవార్డు గ్రహీత బిసతి భరత్ పాల్గొని పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో భాగంగా శాసన సభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో జరుగుతున్న జిల్లా స్థాయి యువ ఉత్సవ్ మన కదిరిలో నిర్వహించడం శుభపరిణామని, కావున జిల్లాలో ఉన్న యువత పెద్ద ఎత్తున పాల్గొనాలి అని పేర్కొన్నారు.అలాగే జిల్లా స్థాయి యువ ఉత్సవ్ లో 26 , 27 వ తేదీన యువతకు సైన్స్ మేళా గ్రూప్ ఇండి విజువల్, యంగ్ రైటర్స్ కాంటెస్ట్ , యంగ్ ఆర్టిస్ట్ కాంటెస్ట్ ఫోటోగ్రఫీ కాంటెస్ట్ , వర్క్ షాప్, డిక్లరేషన్ కాంటెస్ట్ , జిల్లా కల్చరల్ ఫెస్టివల్ కాంపిటీషన్స్ ను నిర్వహించడం జరుగుతుంది అని




పేర్కొన్నారు. ఇందులో గెలుపొందిన యువతకు 27వ తేదీన కదిరి శాసన సభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ పాల్గొని కేంద్ర ప్రభుత్వం ద్వారా నగదు బహుమతి ప్రశంసా పత్రాలు అందిస్తారు. అలాగే గెలుపొందిన యువతను రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఉన్నటువంటి యువత పెద్ద ఎత్తున జిల్లా స్థాయి యువ ఉత్సవ్ నందు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ యువ కార్యకర్తలు జయమారుతి, పి. వెంకటేష్, వాసుదేవ్ పాల్గొన్నారు.

# ఆటో అదుపుతప్పి బోల్తా.. వృద్ధుడు మృతి

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగర శివారులోని తడకలేరు వద్ద ఆటో అదుపుతప్పి బోల్తా పడి బాటలో కొత్తపల్లి గ్రామానికి చెందిన కుల్లాయప్ప(65) అనే వృద్ధుడు చికిత్స పొందు తూ మృతి చెందాడు. సంఘటనకు సంబంధిం చి స్థానికులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. బాటలో కొత్తపల్లి గ్రామానికి చెందిన వృద్ధుడు ఆటోలో అనంతపురం కు వస్తుండగా, తడకలేరు సమీపంలోని బ్రిడ్జ్ దాటిన తర్వాత



మలుపు వద్ద ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన అతనిని స్థానికులు హుటాహుటిన అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఆసుపత్రిలోని అత్యవసర వైద్య విభాగంలో చికిత్స పొందుతూ అతను సోమవారం మధ్యాహ్నం మృతి చెందాడు. దీంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# స్కూల్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

### - జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం ఎదుట కార్మికుల నిరసన

### - వినతి పత్రం అందజేత




అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లావ్యాప్తంగా విధులు నిర్వహిస్తున్న స్కూల్ వర్కర్స్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ యునైటెడ్ స్కూల్ వర్కర్స్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం నగరంలోని జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం ఎదుట తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పెండింగ్ లో ఉన్న జీతాలను వెంటనే చెల్లించాలని వారు కోరారు. అదేవిధంగా వాచ్మెన్, ఆయాలు, వర్కర్ల జీతాలను పెంచాలని వారు డిమాండ్ చేశారు. వారి సమస్యల పట్ల చిత్తశుద్ధితో వ్యవహరించి వెంటనే వారి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని పిలుపునిచ్చారు. పాఠశాలకు సంబంధించి అనేక సమస్యల పరిష్కారానికి కనీస చర్యలు తీసుకోకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాటిని పరిష్కరించి కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ వర్కర్స్ హెల్పర్స్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : దేశవ్యాప్త ఆందోళనలో భాగంగా సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం నగరంలో భారీ ర్యాలీని నిర్వహిస్తున్నట్లు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర కుమార్ తెలిపారు. నవంబర్ 26వ తేదీ దేశవ్యాప్త ఆందోళనలో భాగంగా అనంతపురం జిల్లా కేంద్రంలో అన్ని కార్మిక సంఘాలు రైతు సంఘాలు సంయుక్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద మహా ధర్నా జరుగును .ఈ ధర్నా సందర్భంగా లలిత కళా పరిషత్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ జరుగునులి కావున సిఐటియు అనుబంధ సంఘాల కార్మిక కర్షక రైతన్నలను పెద్ద సంఖ్యలో పాల్గొనే విధంగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# జోరుగా పార్టీ సభ్యత్వం నమోదు

బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్యక్రమంను తెలుగుదేశం పార్టీ పుట్టపర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కన్వీనర్ మల్లి రెడ్డి, సామకోటి ఆదినారాయణ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మరియు నాయకులు సభ్యత్వ కార్యక్రమాలను బుక్కపట్నం మండల కేంద్రంలోని బైపాస్ రోడ్డు నందు కార్యకర్తలకు సభ్యత్వ నమోదు చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ 100 రూపాయలతో సభ్యత్వం తీసుకుంటే 5 లక్షల రూపాయలు ప్రమాద బీమాతో పాటు అన్ని సదుపాయాలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో మండల టౌన్ అధ్యక్షులు జంగం వెంకటరాముడు, తెలుగు యువత సుధీర్, మంజునాథ్, నాగరాజు, బీసీ సీనియర్ నాయకుడు గంగాధర్, బిసి మహిళ నాయకురాలు ఎల్లమ్మ తదితరులు పాల్గొనడం జరిగింది.



# 3న రేణుకా యల్లమ్మ సొసైటీ ఎన్నికలు

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : రేణుకా యల్లమ్మ సోషల్ అండ్ ఎడ్యుకేషనల్ సొసైటీకి సంబంధించి అధ్యక్ష పదవికి డిసెంబర్ 3వ తేదీన ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు ఎన్నికల నిర్వహణ అధికారులు డాక్టర్ శంకర్ గౌడ్, హరిబాబు, కుళ్లాయస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికలు 3వ తేదీ మంగళవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉంటాయన్నారు. ప్రత్యక్షంగా ఎన్నికల రోజు పాల్గొనలేని ఉద్యోగస్తులు తమ ఓటును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించకోవచ్చన్నారు. తమ పోస్టల్ బ్యాలెట్‌ను డిసెంబర్ 2వ తేదీ సోమవారం సాయంత్రం 5 గంటలలోపు ప్రత్యక్షంగా కానీ, పోస్టు ద్వారా కానీ వినియోగించకోవచ్చన్నారు. పోస్టు చేయాల్సిన చిరునామా.. శ్రీ రేణుకా యల్లమ్మ సోషల్ అండ్ ఎడ్యుకేషనల్ సొసైటీ, ఈడిగ భవనం, రాయల్ నగర్, అనంతపురం పంపాలన్నారు. ఆ తర్వాత వచ్చిన బ్యాలెట్‌ను స్వీకరించవన్నారు. ప్రతి ఓటరు తమ ఆధార్ కార్డు గుర్తింపుతో మాత్రమే ఓటు వేయడానికి అర్హులన్నారు. పోటీ చేసే అభ్యర్థులు తమ నామినేషన్‌ను ఈనెల 27వ తేదీ బుధవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటలోపు వేయాలన్నారు. పోటీ చేయడానికి సొసైటీ మెంబర్లు మాత్రమే అర్హులన్నారు. నామినేషన్ వేసిన అభ్యర్థులు తమ నామినేషన్ ఉపసంహరణ 28వ తేదీ మధ్యాహ్నం 1 గంటలోపు తెలియజేయాలన్నారు. ఎన్నికల లెక్కింపు 3వ తేదీ మధ్యాహ్నం 3 గంటల తర్వాత చేపట్టి ఫలితాలు వెంటనే ప్రకటిస్తామన్నారు. ఎన్నికల్లో పాల్గొనే రేణుకా యల్లమ్మ సంఘ సభ్యులందరికీ మధ్యాహ్నం భోజన వసతి కూడా కల్పించినట్లు తెలిపారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

## – రీజినల్ డైరెక్టర్ శాంతమ్మ



ఓబులదేవరచెరువు,మేజర్ న్యూస్ : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఆర్డిటి కదిరి రీజినల్ డైరెక్టర్ శాంతమ్మ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని వెంకట సాయి ఐటిఐ కళాశాలలో సోమవారం స్త్రీ హింస నిర్మూలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా రీజినల్ డైరెక్టర్ శాంతమ్మ మాట్లాడుతూ మహిళలు విద్య, ఉద్యోగ రంగాల తో పాటు సామాజికంగా అన్ని రంగాల్లోనూ రాణించాలన్నారు. అప్పుడే అన్ని కుటుంబాలు ఆర్థిక అభివృద్ధి ని సాధిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో నల్లమాడ ఏరియా ఏటీఎర వన్నూరప్ప, ఎస్ ఐ మల్లికార్జున్ రెడ్డి, ఎంఈఓ సురేష్, సిఓ గంగు లప్ప ,శ్రీనివాసులు, కుల్లయమ్మ, నరసింహులు ,రాజశేఖర్ ,వివిధ సంఘాల మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌కు సత్కారం..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్‌గా ఎంపికైన పీఎల్ఎన్ మూర్తి సోమవారం అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటప్రసాద్‌ను ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా పీఎల్ఎన్ మూర్తి మాట్లాడుతూ.. బీసీల పార్టీ తెలుగుదేశం పార్టీ అని, టీడీపీలో అన్ని వర్గాలకు సముచిత స్థానం ఉంటుందన్నారు. టీడీపీతోనే బీసీ అభ్యున్నతి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు చలపతి, ఈడిగ శ్రీనివాసులు, బెస్త చరణ్, బాబు, హేమంత్, అబ్దుల్, కుమార్, నూరుల్లా, షఫీ, అజయ్, వినయ్, బాబా, మస్తాన్, గౌస్, శంకర్, బోయ చరణ్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శివపార్వతుల కల్యాణోత్సవం..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : కార్తీకమాసం చివరి సోమవారాన్ని పురస్కరించుకొని అనంతపురం మారుతి నగర్ 80 ఫీట్ రోడ్డు ఎక్స్టెన్షన్ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో శివపార్వతుల కల్యాణోత్సవ కార్యక్రమాన్ని ఆలయ రుత్వికులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. మహా మంగళహారతి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ గావించారు. కార్యక్రమంలో



శివపార్వతుల విగ్రహ దాతలు చింతకుంట వసంత హరినాథ్ రెడ్డి, అన్నప్రసాద సీనియర్ పాత్రికేయులు పీవీ మురళి రాయల్, సత్యానారాయణ, అయ్యప్ప స్వామి భక్తులు శివ స్వాములు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 26 మంది పేకాటరాయుళ్లు అరెస్టు

- రూ. 13,18,560/-నగదు,కారు, 4 మోటార్ సైకిళ్లు, 23 సెల్ ఫోన్లు స్వాధీనం....
- మొబైల్ గ్యాంబ్లింగ్ పై జిల్లా ఎస్పీ ప్రత్యేక టీం...ఉక్కుపాదం
- శింగనమల మండలం ఇరువెందుల గ్రామ శివార్లలోని పేకాట స్థావరంపై మెరుపు దాడులు
- పేకాట, మట్కా, తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాల కట్టడిపై జిల్లా ఎస్పీ ప్రత్యేక నిఘా

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లాలో మొబైల్ గ్యాంబ్లింగ్ పై జిల్లా ఎస్పీ పి.జగదీష్ ప్రత్యేక టీం ఉక్కుపాదం మోపి రూ. 13,18,560/- నగదు, కారు, 4 మోటార్ సైకిళ్లు, 23 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. 26 మంది పేకాటరాయుళ్లను అరెస్టు చేశారు. శింగనమల మండలం ఇరువెందుల గ్రామ శివార్లలోని పేకాట స్థావరంపై నిన్న అర్ధరాత్రి మెరుపు దాడులు నిర్వహించారు.

నేపథ్యం : ప్రస్తుతం పరారీలో ఉన్న తాడిపత్రికి చెందిన ఖాదర్ మొబైల్ గ్యాంబ్లింగ్ నిర్వాహకుడు. ఇతని అనుచరుడు ఆది. ఇతనికి తాగుడు, తదితర వ్యసనాలు ఉన్న కారణంగా డబ్బు సులువుగా సంపాదించే పనులకు పూనుకున్నాడు. ఎలాంటి కష్టం లేకుండా సులువైన మార్గాన్ని ఎంచుకుని తనకు పరిచయమున్న పేకాటరాయుళ్లను ఫోన్ ద్వారా సమీకరించుకుని మొబైల్ గ్యాంబ్లింగ్ ఆడిస్తున్నాడు. ముళ్ల పొదలు అధికంగా ఉన్న ప్రదేశాలను ఎంచుకుని అక్కడికి పేకాటరాయుళ్లను రప్పించి గ్యాంబ్లింగ్ కొనసాగిస్తున్నాడు. ఇలా... తాడిపత్రి, యాడికి, పెద్దవడగూరు మండలాల పరిధిలోని కొన్ని ప్రాంతాలను ఎంపిక చేసుకుని అనంతపురం, తాడిపత్రి, కడప ప్రాంతాల నుండీ పేకాటరాయుళ్లను రప్పించి నిర్వహిస్తున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. గార్లదిన్నె పోలీసు స్టేషన్ పరిధిలో



మొన్న జరిగిన రోడ్డు ప్రమాదం ఘటనలో ఆ సర్కిల్ పోలీసులు బ్యుజీగా ఉన్నారని... ఇదే అదనుగా భావించి శింగనమల మండలం ఇరువెందుల గ్రామ శివార్లలో మొబైల్ గ్యాంబ్లింగ్ మొదలు పెట్టారు. ఈ సమాచారం జిల్లా ఎస్పీ పి.జగదీష్ కి అందడంతో తన స్పెషల్ పార్టీ సిబ్బందిని మరియు అనంతపురము రూరల్ డిఎస్పి వెంకటేశులు పర్యవేక్షణలో శింగనమల సర్కిల్ సి.ఐ కౌలుట్లయ్య, శింగనమల ఎస్సై శరత చంద్రల బృందంతో నిన్న అర్ధరాత్రి మెరుపుదాడు నిర్వహించి పట్టుకున్నారు.

# జనగణనతోపాటే కుల గణన జరపాలి..

- **బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు భాస్కర్‌బాబు..**
- **కలెక్టరేట్ వరకు ర్యాలీ.. వినతి పత్రం అందజేత**

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జనగణనతోపాటు కుల గణన జరపాలని జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు వీబీ భాస్కర్‌బాబు డిమాండ్ చేశారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకర్‌రావు పిలుపు మేరకు సోమవారం భాస్కర్‌బాబు ఆధ్వర్యంలో స్థానిక సంఘమేష్ సర్కిల్ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు బీసీ నాయకులు, మేధావులు, విద్యార్థులు పెద్ద ఎత్తున ర్యాలీ చేపట్టారు. అనంతరం కలెక్టరేట్ వద్ద బైఠాయించి ధర్నా చేపట్టారు. ఆ తర్వాత స్పందన కార్యక్రమంలో అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు భాస్కర్‌బాబు మాట్లాడుతూ.. జాతీయస్థాయిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జనగణన నిర్వహించ తలపెట్టాయన్నారు. ఈ జనగణనతోపాటే సమగ్ర కుల గణన జరపాలన్నారు. ఆ తర్వాతే రాష్ట్రంలో స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అణగారిన వర్గాలకు రిజర్వేషన్లు, రాయితీలు సక్రమంగా అందాలంటే కుల గణన



జరగాల్సిందేనన్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి డీకే రామలింగం, రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీనారాయణ, రాష్ట్ర యువజన ఉపాధ్యక్షులు అనిల్, విద్యార్థి సంఘం అధ్యక్షులు కేశవ్ గౌడ్, విశ్వబ్రాహ్మణ రాష్ట్ర నాయకురాలు రమాదేవి, ముష్టూర్ శీన, చంద్రమౌళి, బీసీ విద్యార్థి సంఘం నగర అధ్యక్షుడు భరత్ యాదవ్, విద్యార్థి నాయకులు గౌతమ్, పృథ్వి, భారత్, సుభాహన్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సమ్మెలో కార్మికులు.. దుర్వాసన బారిన ప్రజలు

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** గత ఐదు రోజులుగా పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు తమ డిమాండ్ల సాధన కోసం విధులు బహిష్కరించి సమ్మె బాట పట్టడంతో మండల కేంద్రంలో చెత్తా చెదారం పేరుకుపోయి దుర్వాసన తో ప్రజలు అవస్థలు పడుతున్నారు. దశాబ్దాలుగా అరకొర వేతనంతో పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులుగా విధులు నిర్వహిస్తున్న నేటికీ ఉద్యోగ భద్రత కల్పించకపోగా, కనీస వేతనాలు సౌకర్యాలు కల్పించడం లేదని, తమ సమస్యలు పరిష్కరించాలంటూ సంబంధిత ఉన్నతాధికారులకు, స్థానిక అధికారులకు వినతి పత్రాలు అందజేసిన ఫలితం లేకుండా పోయింది. ఆదివారం రాష్ట్ర విద్యా వైద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ దృష్టికి తెచ్చిన నేటికీ తగు చర్యలు చేపట్టలేదని పంచాయతీ కార్మికుల అవస్థలను పట్టించుకునే నాధుడు లేదని పంచాయతీ కార్మికులు తమ ఆవేదన వ్యక్తం చేశారు..పారిశుద్ధ్య కార్మికులు గత ఐదు రోజులుగా సమ్మె బాట పట్టడంతో పట్టణ ప్రధాన రహదారి, వీధుల్లో చెత్తాచెదారాలు తొలగించక పోవడంతో పేరు కొనిపోయి దుర్వాసన వెదజల్లుతోందని, గాలివీచిన వీధిలోని చెత్తాచెదారాలు ఇళ్ళలోకి వస్తున్నా యని, కాలువలు మురుగుతో నిండి పోయాయని తద్వారా దోమల దాటి గురవుతున్నామని గ్రామస్తులు తెలిపారు. గత్యంతరం లేని స్థితిలో ఇళ్ళ ముంగిట పేరు కొనిపోయిన చెత్తా చెదారాలను



తగలబెట్టాల్సిన పరిస్థితి నెలకొంద న్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయని ఇట్టి పరిస్థితిలో ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు తెలిపారు. దశాబ్దాలుగా విధులు నిర్వహిస్తున్న కార్మికులకు అందాల్సిన సౌకర్యాలు వేతనాలు అందకపోవడంతో పంచాయతీ పారిశుద్ధ కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని, వారి సమస్యల పరిష్కారం కోసం అత్యంతరం లేని స్థితిలో సమ్మె బాట పట్టినట్లు సిపిఎం నాయకులు ఆటో పెద్దన్న మండల వెంకటేష్ తదితరులు పేర్కొన్నారు.